RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDiA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 259, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 గురువారం - 19 - డిసెంబర్ - 2024 , వెల రూ.5/-

## బాబోయ్..కరోనా కంటే 7 రెట్లు ఎక్కువ ప్రాణాంతకమైన అంటువ్యాధి రాబోతోంది..!- WHO హెచ్చరిక!!



న్యూఢిల్లీ, : ఈ భూమ్మీద ఏదైనా ఒక అంటువ్యాధి వచ్చినప్పుడల్లా అది ప్రపంచ వ్యాప్తంగా వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుంది. గత 400 ఏళ్ల చరిత్రను పరిశీలిస్తే ఇదే ఈ విషయం వెల్లడైంది. 1720లో ప్లేగు, 1817లో కలరా, 1918 లో స్పానిష్ ఫ్లూ, 2019లో కరోనా మహమ్మారి మిగతా..2లో

## నీట్ యూజీ 2025 కొత్త సిలబస్ వచ్చేసింది.. సబ్జెక్టుల వారీగా పూర్తి వివరాలివే..




న్యూఢిల్లీ, : దేశవ్యాప్తంగా ఉన్న పలు మెడికల్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బ్యాచిలర్ డిగ్రీ వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జాతీయ ప్రవేశ పరీక్ష- అండర్ గ్రాడ్యుయేట్ (నీట్ యూజీ) సిలబస్ 2025ను నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) విడుదల చేసింది. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టుల్లోని అంశాలను మిగతా..2లో

## ఆర్థిక నేరస్థుల నుంచి ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టాం



- విజయ్ మాల్యా ఆస్తులు అమ్మి 14 వేల కోట్లు బ్యాంకులకు జమ
- లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన
- నీరవ్ మోదీ నుంచి వెయ్యి కోట్లు వసూలు చేశామన్న కేంద్ర మంత్రి
- మిగతా ఎగవేతదారుల నుంచి మరో 7 వేల కోట్లు రాబట్టామని వెల్లడి


## జల్ జీవన్ మిషన్ లో గత వైసీపీ ప్రభుత్వం రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసింది: పవన్ కల్యాణ్



- విజయవాడలో జల్ జీవన్ మిషన్ పై వర్క్ షాప్
- జల్ జీవన్ మిషన్ ను బలోపేతం చేస్తామన్న పవన్
- ప్రతి ఒక్కరికీ పరిశుభ్రమైన నీటిని అందించడమే మిషన్ లక్ష్యమని వ్యాఖ్య

# ఆపరేషన్ వైసీపీ ....

# బాబు మాస్టర్ ప్లాన్ ?



- చంద్రబాబు ఒక పద్ధతి ప్రకారం వైసీపీని టార్గెట్ చేస్తున్నారు
- ఏపీ అసెంబ్లీ సీట్లు 175 నుంది 225 దాకా పెరుగుతా
- 2014 నుంది 2019 దాకా చంద్రబాబు వైసీపీ నుంచి బలమైన నేతలను తీసుకున్నారు
- చంద్రబాబు సైతం సీట్లు పెరిగే నియోజకవర్గాల్లో కొత్త నేతలను పార్టీలోకి టీడీపీలోకి స్వాగతం పలకడం
- ద్వారా ఆ సామాజిక వర్గం టీడీపీ వైపు చూస్తోంది
- కోస్తా జిల్లాలలతో పాటు ఉత్తరాంధ్రాలో వైసీపీని దెబ్బ తీసే కార్యక్రమం అయితే స్టార్ట్

అమరావతి : తెలుగుదేశం పార్టీ అధినేత కూటమి ప్రభుత్వ సారధి అయిన చంద్రబాబు ఒక పద్ధతి ప్రకారం వైసీపీని టార్గెట్ చేస్తున్నారు అని అంటున్నారు. వైసీపీ ఓటమి మిగతా..2లో

## అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు.. కాంగ్రెస్‌కు గట్టి కౌంటరిచ్చిన ప్రధాని మోదీ



- అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు డిమాండ్
- కాంగ్రెస్ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోందో ప్రజలు చూస్తూనే ఉన్నారని ప్రధాని మోదీ
- మిస్టర్ షా దళితుల చిహ్నాన్ని అవమానించారని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు

న్యూఢిల్లీ, : ఉప్పు-నిప్పులా ఉండే బీజేపీ, కాంగ్రెస్ మధ్య కొత్త వివాదం రాజుకుంది. అంబేద్కర్ కేంద్రంగా కొత్త రగడ మొదలైంది. నిన్న రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు, ఉభయసభల్లో దుమారం రేపాయి. అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ తరుణంలో ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్షాల మిగతా..2లో


## మోదీ, అదానీ కలిసి దేశ పరువు తీశారు: రేవంత్ రెడ్డి




- అదానీ అవినీతిపై మోదీ ఎందుకు మాట్లాడటం లేదన్న రేవంత్
- అదానీపై విచారణ జరిపించాలని డిమాండ్
- భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని విమర్శ

హైదరాబాద్ : ప్రధాని మోదీ, బీజేపీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను కాంగ్రెస్ పార్టీ పెంపొందించిందని... మిగతా..2లో

## అసెంబ్లీల గడువును లోక్ సభతో ముడిపెట్టడం సరికాదు: షర్మిల



- జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదన్న షర్మిల
- బీజేపీ రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకు రావాలనుకుంటున్నారని విమర్శ
- లోక్ సభలో ఓటింగ్ వ్యవహారం బీజేపీకి బెడిసికొట్టిందని వ్యాఖ్య

అమరావతి : జమిలి ఎన్నికల బిల్లులను పార్లమెంటులో ప్రవేశ పెట్టడంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు గుప్పించారు. భారత రాజ్యాంగంపై బీజేపీ దాడి కొనసాగుతూనే ఉందని మండిపడ్డారు.

# ఆటో నడుపుతూ అసెంబ్లీకి..


# హాట్‌హాట్‌గా అసెంబ్లీ సమావేశాలు



- రాష్ట్రంలోని రోడ్లపైనా ప్రధానంగా చర్చ సాగింది
- ఆటో డ్రైవర్ల ఖాకీ చొక్కాలను ధరించి హాజరయ్యారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆటో డ్రైవర్ చొక్కా ధరించి స్వయంగా ఆటో నడుపుతూ అసెంబ్లీ సమావేశాలకు
- ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సభ్యులు డిమాండ్

హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఇక.. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు నానా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వివిధ రూపాల్లో నిరసనలు తెలుపుతున్నారు. నిన్న చేతికి సంకెళ్లు వేసుకొని సమావేశాలకు వచ్చిన సభ్యులు. ఆటో డ్రైవర్ల ఖాకీ చొక్కాలను ధరించి హాజరయ్యారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడివేడిగా సాగుతున్నాయి.

## అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన



- గతంలో అనుమతులిచ్చి ఆ తర్వాత రద్దు చేస్తే అక్రమమే అవుతాయని వెల్లడి
- హైడ్రా రాకముందు అనుమతులిచ్చిన కట్టడాలను కూల్చబోమన్న రంగనాథ్
- ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు లేకుండా కట్టిన వ్యాపార కట్టడాలను కూల్చక తప్పదని స్పష్టీకరణ

# భారతదేశ భాషా వారసత్వాన్ని కాపాడుకుందాం..

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు...!




2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రభుత్వం దృష్టి సారించిందన్న కిషన్ రెడ్డి, భాషల్లో అపారమైన వైవిధ్యం ప్రపంచంలోనే ఒక ప్రత్యేక నమూనా అని, ఇక్కడ భాషలు కేవలం కమ్యూనికేషన్ సాధనాలు మాత్రమే కాదని, విజ్ఞానం, సంస్కృతి, సంప్రదాయాల అమూల్యమైన భాండాగారాలు అని ఆయన అన్నారు.. NEP 2020, అధికారిక భాషా బిల్లు ద్వారా ప్రాంతీయ భాషలను ప్రోత్సహించేందుకు ప్రధాని మోదీ చేస్తున్న ప్రయత్నాలను కిషన్ రెడ్డి ప్రస్తావించారు.

ఢిల్లీ : దేశంలోని వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వ అంకితభావంతో పనిచేస్తుందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. సాంస్కృతిక అభివృద్ధి, జాతీయ ఐక్యతలో భాషల కీలక పాత్రను ఆయన స్పష్టం చేశారు. భారతదేశం బహుభాషావాదం ఒక ప్రత్యేకమైన ఆస్తి అని పేర్కొన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రభుత్వం దృష్టి సారించిందన్న కిషన్ రెడ్డి, భాషల్లో అపారమైన వైవిధ్యం ప్రపంచంలోనే మిగతా..2లో

## ధర్నా పేరుతో ట్రాఫిక్ జాం చేసిన సీఎంపై సీవీ ఆనంద్ కేసు పెట్టాలి: హరీశ్ రావు



2లో

- సీవీ ఆనంద్ తమపై లేనిపోని కేసులు పెడుతున్నారన్న హరీశ్ రావు
- ధర్నా పేరుతో రేవంత్ రెడ్డి ట్రాఫిక్ జాంకు కారణమయ్యారని వ్యాఖ్య
- ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలందరిపై కేసు నమోదు చేయాలన్న మాజీ మంత్రి

హైదరాబాద్ : బీఆర్ఎస్ నేతలపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ లేనిపోని కేసులు పెడుతున్నారని, కానీ స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు నగరంలో ధర్నా పేరుతో ట్రాఫిక్ జామ్‌కు కారణమయ్యారని మిగతా..2లో

నేటి శుభోదయ
గురువారం - 19 - డిసెంబర్ - 2024

## బాబోయ్..కరోనా కంటే 7 రెట్లు ఎక్కువ ప్రాణాంతకమైన అంటువ్యాధి రాబోతోంది..!- WHO హెచ్చరిక!!

మొదటి పేజి తరువాయి

ప్రపంచాన్ని కుదిపేసింది. ప్రపంచంలోని ఏ దేశమూ ఈ మహమ్మారి నుంచి బయటపడలేదు. ఈ ప్రాణాంతక వ్యాధుల బారిన పడి లక్షల కోట్ల మంది ప్రాణాలు కోల్పోయారు. స్పానిష్ ఫ్లూని "మదర్ ఆఫ్ ఆల్ ఎపిడెమిక్స్" అని కూడా అంటారు. దీని కారణంగా 5 కోట్లకు పైగా మరణాలు సంభవించాయి. మొన్నటికీ మొన్న కరోనా వైరస్ కూడా అంతే ప్రాణాంతకంగా మారింది.. ఇది మిలియన్ల మంది ప్రజలను మృత్యుఒడిలోకి నెట్టింది. దాదాపు మొత్తం ప్రపంచాన్ని వణికించింది. అయినప్పటికీ, ఈ ప్రాణాంతక వ్యాధులపై డేంజర్ బెల్స్ ఆగటం లేదు. ఇప్పుడు WHO భవిష్యత్తులో మరో పేరులేని ప్రాణాంతక వ్యాధి ప్రజల్ని వెంటాడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తోంది. ' 'X' ' వ్యాధిగా చెబుతున్న ఈ వ్యాధిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరింది. దీన్ని నివారించేందుకు ప్రపంచం మొత్తం ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని WHO హెచ్చరించింది. 'X' ' వ్యాధి గురించిన భయంకరమైన విషయం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించింది. ఈ పేరులేని అంటువ్యాధి వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్ వంటి ఏ రూపంలోనైనా దాడి చేయగలదని WHO హెచ్చరిస్తోంది. ఈ దాడి ఎవరిపై ఎక్కడ మొదలవుతుందో వైద్య శాస్త్రానికి కూడా తెలియదని ఆందోళన వ్యక్తం చేసింది. అందరూ ప్రజలంతా సరైన రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలని చెబుతున్నారు. ఆధునిక ఆహారపు అలవాట్లను తగ్గించి మేలైన పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచిస్తున్నారు.

## నీట్ యూజీ 2025 కొత్త సిలబస్ వచ్చేసింది..
## సబ్జెక్టుల వారీగా పూర్తి వివరాలివే..

మొదటి పేజి తరువాయి

యూనిట్ల వారీగా నీట్ యూజీ-2025 నూతన సిలబస్‌లో పొందుపరిచారు. ఈ పరీక్ష వచ్చే ఏడాది మే నెలలో జరిగే అవకాశమున్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన విడుదల కావాల్సి ఉంది. విద్యార్థులు సిలబస్‌కు సంబంధించిన పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. లేదంటే ఈ కింది లింక్ ద్వారా డైరెక్ట్‌గా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

నీట్ యూజీ 2024 సిలబస్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

మరోవైపు నీట్- యూజీ పరీక్ష విధానంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. ఈసారి పరీక్ష ఆఫ్‌లైన్‌లో పెట్టాలా లేదంటే ఆన్ లైన్ విధానంలోనే కొనసాగించాలా అనే దానిపై ఆరోగ్య మంత్రిత్వ శాఖ చర్చిస్తోంది. కాగా గత నీట్ యూజీ 2024 పరీక్షలో ప్రశ్నాపత్రాల లీకేజీలు దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (%ాఖీ%)లో సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు ఇటీవల నిర్వహించిన రాత పరీక్ష ప్రాథమిక ఆన్సర్ కీతో పాటు రెస్పాన్స్ షీట్లను రైల్వే శాఖ విడుదల చేసింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ రిజిస్ట్రేషన్ నంబర్, యూజర్ పాస్‌వర్డ్ లేదా పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి ప్రిలిమినరీ కీతో పాటు రెస్పాన్స్‌షీట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ప్రాథమిక కీపై అభ్యంతరాలను కేవలం ఆన్‌లైన్‌లోనే తెల్పవల్సి ఉంటుంది. అభ్యంతరాలు లేవనెత్తడానికి డిసెంబర్ 22వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. కాగా దేశ వ్యాప్తంగా ఉన్న వివిధ రైల్వే జోన్లలో మొత్తం 452 సబ్ ఇన్‌స్పెక్టర్ కొలువుల భర్తీకి గత మేలో ఆర్‌ఆర్‌బీ ప్రకటన జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టులకు సంబంధించి డిసెంబర్ 2, 3, 9, 12, 13 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.

## ఆర్థిక నేరస్థుల నుంచి
## ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టాం

న్యూఢిల్లీ, : బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారిపోయిన ఆర్థిక నేరస్థుల నుంచి ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో వెల్లడించారు. పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు దేశంలో ఉన్న ఆస్తులను వేలం వేసి రూ.14 వేల కోట్లు బ్యాంకుల్లో జమ చేసినట్లు వివరించారు. అదేవిధంగా గుజరాత్ కు చెందిన వజ్రాల వ్యాపారి, బ్యాంకు రుణాల ఎగవేతదారు నీరవ్ మోదీ ఆస్తులు అమ్మి వెయ్యి కోట్లు వసూలు చేశామన్నారు. మిగతా ఎగవేతదారుల నుంచి ఏడు వేల కోట్లు వసూలు చేసి మొత్తంగా రూ.22,280 కోట్లు వివిధ బ్యాంకులకు జమ చేశామని చెప్పారు. ఇందుకోసం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), బ్యాంకులు సంయుక్తంగా ముంబైలోని స్పెషల్ కోర్టును ఆశ్రయించాయని తెలిపారు. ఎగవేతదారులకు సంబంధించి ఈడీ అటాచ్ చేసిన ఆస్తులను స్పెషల్ కోర్టు ఆదేశాలతో బ్యాంకులు, ఈడీ అధికారులు విక్రయించారని వివరించారు. మరో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి చెందిన రూ.2,566 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని, ఈ ఆస్తులను కూడా వేలం వేసేందుకు స్పెషల్ కోర్టు అనుమతిచ్చిందని నిర్మలా సీతారామన్ చెప్పారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు నుంచి తీసుకున్న సుమారు 13 వేల కోట్లకు పైగా రుణాలను చోక్సీ చెల్లించలేదని తెలిపారు. దీంతో ఈడీ జప్తు చేసిన ఆస్తులను వేలం వేసి పంజాబ్ నేషనల్ బ్యాంకుతో పాటు ఇతర రుణదాతలకు చెల్లించాలని ముంబై స్పెషల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. పీఎంఎల్ఏ చట్టం ఆధారంగా రుణాల ఎగవేతదారుల నుంచి సొమ్ము రాబడుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

## అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు..
## కాంగ్రెస్‌కు గట్టి కౌంటరిచ్చిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలను కించపరిచేందుకు కాంగ్రెస్ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోందో ప్రజలు చూస్తూనే ఉన్నారని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. ట్విట్టర్ వేదికగా ఆరు అంశాలతో కూడిన థ్రెడ్‌ను ఆయన పోస్ట్ చేశారు. 'కాంగ్రెస్ పార్టీ, దాని కుళ్లిన పర్యావరణ వ్యవస్థ రాజ్యాంగ నిర్మాతైన బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడాన్ని ద్వేషపూరిత అబద్దాలు దాచగలవని భావిస్తే.. వారంతా పొరపాటుపడినట్టేనని. భారతదేశ ప్రజలు ఓ రాజవంశం నాయకత్వంలోని పార్టీ ఎలాంటి విధివిధానాలను ఆచరిస్తోంది.? అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, SC/STలను అవమానపరిచేందుకు అవసరమైన ప్రతీ అవకాశాన్ని వదులుకోకపోవడాన్ని గమనిస్తున్నారని' ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత 10 ఏళ్లుగా తమ ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు సర్వశక్తులు ఒడ్డిస్తోందని అన్నారు. రంగం ఏదైనా కూడా.. 25 కోట్ల మంది పేదరికాన్ని నిర్మూలించడమే కాకుండా.. SC/ST చట్టాన్ని సైతం బలోపేతం చేశామన్నారు. అంతేకాకుండా అంబేద్కర్‌తో అనుబంధం ఉన్న ఐదు ప్రసిద్ధ ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందన్నారు ప్రధాని మోదీ. దశాబ్దాలుగా చైత్య భూమికి సంబంధించిన భూమి సమస్య పెండింగ్‌లో ఉంది. తమ ప్రభుత్వం ఆ సమస్యను పరిష్కరించడమే కాకుండా.. తాను ఆ ప్రాంతంలో ప్రార్థనకు కూడా వెళ్లానని అన్నారు. అంబేద్కర్ తన చివరి సంవత్సరాల్లో గడిపిన అలీపూర్ రోడ్డును కూడా తామే అభివృద్ధి చేశామన్నారు. అలాగే లండన్‌లో అంబేద్కర్ నివసించిన ఇంటిని కూడా ఎన్డీఏ ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ప్రధాని మోదీ ట్విట్టర్‌లో తెలిపారు. ఈ మధ్య అంబేద్కర్ అంబేద్కర్ అనడం కొందరికి ఫ్యాషన్ అయిందంటూ నిన్న రాజ్యసభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. రాజ్యాంగంపై జరిగిన చర్చలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేయగానే.. కాంగ్రెస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. అమిత్ షా వ్యాఖ్యలపై రాహుల్ మండిపడ్డారు. మనుస్మృతిని నమ్మేవాళ్లకు అంబేద్కర్‌తో నిస్సందేహంగా ఇబ్బందే అంటూ రాహుల్‌గాంధీ ట్వీట్ చేశారు. పార్లమెంటు ఆవరణలో కాంగ్రెస్‌తోపాటు, విపక్ష ఎంపీలు నిరసనలకు దిగారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మిస్టర్ షా దళితుల చిహ్నాన్ని అవమానించారని కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు. ఈరోజు పార్లమెంట్ సమావేశమైనప్పుడు ప్రతిపక్ష పార్టీల ఎంపీలు బీఆర్ అంబేద్కర్ ఫోటోలు పట్టుకుని నిరసన తెలిపారు. బిఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎలా పక్కన పెట్టిందనే దానిపై షా చేసిన వ్యాఖ్యలను చూపని ఒక చిన్న వీడియో క్లిప్‌ను కాంగ్రెస్ ప్రసారం చేసిందని బిజెపి నాయకులు ఆరోపించగా, ప్రతిపక్ష నాయకులు అధికార పార్టీపై దాడిని పెంచారు మరియు హోం మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.


## జల్ జీవన్ మిషన్ లో గత వైసీపీ ప్రభుత్వం
## రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసింది: పవన్ కల్యాణ్



అమరావతి : గత వైసీపీ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జల్ జీవన్ మిషన్ లో గత ప్రభుత్వం రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విజయవాడలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో జల్ జీవన్ మిషన్ అమలుపై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో పవన్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. జల్ జీవన్ మిషన్ ను మరింత బలోపేతం చేస్తామని పవన్ తెలిపారు. నీటి సమస్యతో అనేక మంది ఇబ్బంది పడుతున్నారని... ఈ సమస్య పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యతగా తీసుకోవాలని చెప్పారు. జనవరి నెలాఖరుకు డీపీఆర్ తీసుకుని జల్ శక్తి మంత్రికి ప్రతిపాదన పంపిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికీ నిరంతరం పరిశుభ్రమైన నీటిని అందించాలనే ఆకాంక్షతో జల్ జీవన్ మిషన్ ప్రారంభమయిందని చెప్పారు. ప్రతి మనిషికి రోజుకు సగటున 55 లీటర్ల పరిశుభ్రమైన నీరు ఇవ్వాలనేది ప్రధాని మోదీ కల అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ. 70 వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్టు చెప్పారు.

# ఆపరేషన్ వైసీపీ .... బాబు మాస్టర్ ప్లాన్ ?

మొదటి పేజి తరువాయి



పాలు అయినా అందులో బలమైన నాయకులు ఉన్నారు. వారి సొంత నియోజకవర్గంలో తమదైన ఇమేజ్ తో పాటు పలుకుబడి కలిగి ఉన్నారు. కూటమి వేవ్ కారణంగా వారు ఓటమి పాలు అయ్యారు కానీ మళ్లీ ఎన్నికలు వస్తే గెలుస్తారు అన్నది కూడా అంచనాలు ఉన్నాయి. దాంతో అలాంటి వారిని స్ట్రాంగ్ లీడర్స్ ని ఎంపిక చేసుకుని మరీ చంద్రబాబు వారిని టీడీపీలోకి తీసుకుంటున్నారు. అలా వస్తున్న వారి పట్ల సొంత పార్టీ నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా కూడా చంద్రబాబు వారికి నచ్చచెప్పి మరీ పార్టీ తీర్థం ఇస్తున్నారు. ఇలా చేయడం ఎందుకు అన్న చర్చ కూడా సాగుతోంది. గతంలో అంటే 2014 నుండి 2019 దాకా చంద్రబాబు వైసీపీ నుంచి బలమైన నేతలను తీసుకున్నారు. అయితే వారిని తీసుకోవడం వల్ల టీడీపీలోనూ వ్యతిరేకత వచ్చింది, వర్గ పోరు హెచ్చింది. దాంతో పార్టీ 2019 ఎన్నికల్లో ఓటమి పాలు అయింది. అయితే ఆనాడు చంద్రబాబు వైసీపీ నుంచి నేతలను తీసుకోవడానికి కారణం అసెంబ్లీ నియోజకవర్గాలు పెరుగుతాయన్న ఆశతోనే అని అంటున్నారు. అయితే అది జరగలేదు కాబట్టే అలా జరిగింది అని అంటున్నారు. అయితే ఈసారి మాత్రం పక్కాగా అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని అంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ 2026 లో ఏపీ అసెంబ్లీ సీట్లు 175 నుండి 225 దాకా పెరుగుతాయని అంటున్నారు. అంటే ఏకంగా యాభై సీట్లు అదనంగా పెరుగుతాయన్న మాట. మరి ఈ సీట్లు ఇంత పెద్ద మొత్తంలో పెరిగితే అది అధికారంలో ఉన్న టీడీపీకే మంచిది అని అంటున్నారు. చంద్రబాబు సైతం సీట్లు పెరిగే నియోజకవర్గాల్లో కొత్త నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు అని అంటున్నారు. వారి రాక వల్ల ప్రస్తుతం అక్కడ ఎమ్మెల్యేలుగా ఉన్న వారు కానీ కీలక నేతలు కానీ ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఇలా వచి చేరిన వారికి 2029 లో కొత్త నియోజకవర్గాలు కేటాయించే అవకాశం ఉందని అంటున్నారు. ఆ విధంగా వారి చేరికతో పార్టీని బలోపేతం చేసుకోవడంతో పాటు వైసీపీని రెండిందాల దెబ్బ తీయాలన్న ప్లాన్ ఉందని అంటున్నారు. ఒకటి రాజకీయంగా రెండు సామాజిక వర్గ పరంగా అని అంటున్నారు. బలమైన సామాజికవర్గానికి చెందిన నేతలను కండువాలు కప్పి టీడీపీలోకి స్వాగతం పలకడం ద్వారా ఆ సామాజిక వర్గం టీడీపీ వైపు చూస్తోంది అన్న సంకేతాలు పంపించాలన్నది కూడా ఒక ఆలోచనగా ఉంది. అదే టైం లో రాజకీయంగా వైసీపీని బలహీనం చేసే ప్లాన్ కూడా ఇందులో ఉంది. వైసీపీకి బలమైన నేతలు ఇప్పటికే చాలా నియోజకవర్గాలలో లేకుండా పోతున్నారు అని అంటున్నారు. ఇపుడు ఉన్న వారిని లాగేస్తే రేపు 225 అసెంబ్లీ సీట్లుగా మారితే అంతమంది స్ట్రాంగ్ లీడర్స్ వైసీపీకి దొరకకుండా చేయడమే టీడీపీ ప్లాన్ అని అంటున్నారు. అందుకే ఏలూరులో ఎంతో మంది నాయకులు నో చెప్పినా కూడా మాజీ ఎమ్మెల్యే ఆళ్ళ నానిని పార్టీలోకి బాబు ఆహ్వానించారు అని అంటున్నారు. ఆళ్ళ నానికి క్లీన్ ఇమేజ్ ఉండడంతో పాటు అంగబలం అర్థ బలం ఉన్న నాయకుడుగా ఉన్నారు. దాంతో ఆయనకి లైన్ క్లియర్ అయింది అని అంటున్నారు. ఇదే విధంగా గ్రంధి శ్రీనివాస్ అవంతి శ్రీనివాస్ వంటి వారిని కూడా పార్టీలో చేర్చుకుంటారని టాక్ నడుస్తోంది. మొత్తానికి కోస్తా జిల్లాలతో పాటు ఉత్తరాంధ్రాలో వైసీపీని దెబ్బ తీసే కార్యక్రమం అయితే స్టార్ట్ అయింది అని అంటున్నారు. మరి దీనిని ఎలా వైసీపీ అధినాయకత్వం కాచుకుని ఎత్తుకు పై ఎత్తు వేస్తుందో చూడాల్సి ఉంది.

## అక్రమ నిర్మాణాల కూల్చివేతపై హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన

మొదటి పేజి తరువాయి


మోదీ, అదానీ కలిసి దేశ పరువు తీసేశారని విమర్శించారు. అదానీ అవినీతిని మోదీ ఎందుకు ప్రశ్నించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదానీపై వచ్చిన ఆరోపణలు, మణిపూర్ అల్లర్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రాజ్ భవన్ సమీపంలో సీఎం భైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ పరువు మంటకలిపిన అదానీపై విచారణ జరపాలని రేవంత్ డిమాండ్ చేశారు. భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని ఆరోపించారు. అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయని... చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్బీఐ నివేదించడంతో అమెరికా ప్రభుత్వం చర్యలకు పూనుకుందని చెప్పారు. అదానీ అవినీతిపై చర్చించేందుకు, జేపీసీ వేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని... అలా చేస్తే అదానీ జైలుకు వెళ్లడం ఖాయమని రేవంత్ అన్నారు. అరెస్టుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి బీఆర్ఎస్ నేతలు లొంగిపోయారని... అందుకే అదానీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని విమర్శించారు. అదానీ అవినీతిపై జేపీసీ కోసం లోక్ సభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దామని అన్నారు.

## అసెంబ్లీల గడువును లోక్ సభతో ముడిపెట్టడం సరికాదు: షర్మిల

మొదటి పేజి తరువాయి

అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి... బీజేపీ రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకురావాలనుకుంటున్నారని దుయ్యబట్టారు. పార్లమెంటులో పూర్తి మెజార్టీ లేకపోయినా రాజ్యాంగ వ్యతిరేకంగా బిల్లులను ప్రవేశపెట్టడం... బీజేపీ నిరంకుశ విధానానికి నిదర్శనమని షర్మిల అన్నారు. అసెంబ్లీల గడువును లోక్ సభతో ముడిపెట్టడం సమంజసం కాదని చెప్పారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న జమిలి బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందని షర్మిల అన్నారు. రాజ్యాంగ సవరణకు కావాల్సిన మూడింట రెండొంతుల మెజార్టీ బీజేపీకి లేదనే విషయం లోక్ సభలో ఓటింగ్ తో తేలిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూలిపోతే... రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎందుకు కూలిపోవాలని... ఇందులో ఏమైనా అర్థం ఉందా? అని ప్రశ్నించారు. లోక్ సభలో ఓటింగ్ వ్యవహారం బీజేపీకే బెడిసికొట్టిందని చెప్పారు. రాజ్యాంగానికి తూట్లు పొడిచే జమిలి బిల్లును కాంగ్రెస్ సమర్థించదని స్పష్టం చేశారు.

## అక్రమ నిర్మాణాల
## కూల్చివేతపై హైడ్రా కమిషనర్ కీలక ప్రకటన



హైదరాబాద్ : అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. గతంలో అనుమతులిచ్చి తర్వాత రద్దు చేస్తే ఆ కట్టడాలు అక్రమమే అవుతాయని, కాబట్టి అనుమతులు రద్దైన నిర్మాణాలు ఉంటే వాటిని అక్రమ కట్టడాలుగా పరిగణించి కూల్చివేస్తామని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా రాకముందు అనుమతిచ్చిన ఏ కట్టడాలనూ కూల్చబోమన్నారు. అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు జులై 2024కు సిద్ధమై, వాటిలో నివాసముంటే హైడ్రా కూల్చివేయబోదన్నారు. ఎఫ్‌టీఎల్‌లో అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం కూల్చక తప్పదన్నారు. కొంతమంది పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి ల్యాండ్ గ్రాబర్స్ చర్యలను హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు. మల్లంపేట కొత్వాల్ చెరువు, అమీన్‌పూర్‌లో కూల్చివేసినవి అక్రమ కట్టడాలేనని వివరించారు. ఎఫ్‌టీఎల్ మార్కింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు హైడ్రా ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. 12 చెరువుల్లో కూల్చివేతలు చేపట్టామని, చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళుతోందన్నారు. లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకొని ముందుకు సాగుతుందన్నారు. వివిధ సందర్భాలలో కోర్టు తీర్పులకు అనుగుణంగా ముందుకు వెళుతోందన్నారు. ప్రభుత్వం దిశానిర్దేశనం మేరకు హైడ్రా పని చేస్తోందన్నారు. హైడ్రాను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పలు అధికారులను కట్టబెట్టిందని తెలిపారు. గత 5 నెలల్లో హైడ్రా 200 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుందని తెలిపారు.

## భారతదేశ భాషా వారసత్వాన్ని కాపాడుకుందాం..
## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు..!

మొదటి పేజి తరువాయి

ఒక ప్రత్యేక నమూనా అని, ఇక్కడ భాషలు కేవలం కమ్యూనికేషన్ సాధనాలు మాత్రమే కాదని, విజ్ఞానం, సంస్కృతి, సంప్రదాయాల అమూల్యమైన భాండాగారాలు అని ఆయన అన్నారు.. %చీజూ% 2020, అధికారిక భాషా బిల్లు ద్వారా ప్రాంతీయ భాషలను ప్రోత్సహించేందుకు ప్రధాని మోదీ చేస్తున్న ప్రయత్నాలను కిషన్ రెడ్డి ప్రస్తావించారు. ప్రాంతీయ భాషలను సాధికారతకు శక్తివంతమైన సాధనాలుగా భావించి, వాటిని పరిరక్షించాలనే ప్రభుత్వ నిబద్ధతను కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సాంస్కృతిక అభివృద్ధి, జాతీయ ఐక్యతలో భాషల కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. చారిత్రాత్మకంగా, భాషలు తరచుగా రాజకీయ ప్రయోజనాలకు కేంద్రంగా ఉన్నాయన్న ఆయన, ప్రాంతీయ భాషలను అణిచివేసే ప్రయత్నాలు ప్రజల భావప్రకటనా స్వేచ్ఛను హరించడమే అన్నారు. 1835లో, మెకాలే విధానాలు సాంప్రదాయ భారతీయ భాషలను పక్కన పెట్టాయి. ఆంగ్లాన్ని విద్యా మాధ్యమంగా ప్రచారం చేశాయి. యూరోపియన్ జ్ఞాన వ్యవస్థలను తీసుకువచ్చాయి. చారిత్రక సవాళ్లను గుర్తించి, ప్రాంతీయ భాషలను సాధికారత, వ్యక్తిగత వ్యక్తీకరణకు శక్తివంతమైన సాధనాలుగా పరిరక్షించడం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మంత్రి అన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి చెప్పినట్లు, "భాష కేవలం భావ వ్యక్తీకరణ మాధ్యమం కాదు, మన సంస్కృతికి ఆత్మ" అని మంత్రి అన్నారు. రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో భాషలను చేర్చడం ఈ దిశలో ఒక ముఖ్యమైన ముందడుగు అని కిషన్‌రెడ్డి అన్నారు. మొదట్లో, ఎనిమిదవ షెడ్యూల్‌లో 14 భాషలు ఉన్నాయి. అది ఇప్పుడు 22కి విస్తరించింది. ఇది భారతదేశ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. 1967లో సింధీని ఎనిమిదో షెడ్యూల్‌లో చేర్చారు. అటల్ బిహారీ వాజ్‌పేయి "నేను హిందీ మాట్లాడతాను, కానీ సింధీ నా మౌసి (మాతృ భాష)" అని పేర్కొంటూ తన సంఘీభావాన్ని అనర్గళంగా తెలియజేశారు. కొంకణి, మణిపురి,నేపాలీలను 1992లో రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్‌లో చేర్చారు. తర్వాత, 2003లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో, ప్రభుత్వం భారతదేశ ప్రాంతీయ భాషల అభివృద్ధికి తన గట్టి మద్దతును పునరుద్ఘాటించింది. బోడో, డోగ్రీ, మైథిలీ అప్పటి ఉప ప్రధాన మంత్రి లాల్ కృష్ణ అద్వానీ ప్రవేశపెట్టిన సవరణ ద్వారా సంతాలీ భాషలు. సంతాలీని జోడించడం, గిరిజన సంస్కృతి విలువల పట్ల ప్రభుత్వ నిబద్ధత గౌరవాన్ని చూపించిందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ , కాశ్మీర్‌లో అధికారిక భాషలుగా కాశ్మీరీ, డోగ్రీ, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్‌లను గుర్తించడం ద్వారా మరింత భారీ ప్రోత్సాహాన్ని పొందడం ద్వారా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ భాషల అభివృద్ధిపై దృష్టి సారించారు. స్థానిక కమ్యూనిటీలను కలుపుకొని పోవడానికి, సాధికారత సాధించడానికి ఈ నిర్ణయం ఒక కీలక అడుగు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భాషలు కేవలం పదాల సమాహారం కాదని, తరాలను, వర్గాలను కలిపే వారధులని మంత్రి అన్నారు. భాషాభిమానాన్ని పెంపొందించడం ద్వారా భాషా పరిరక్షణ, ప్రచారం కోసం సాంకేతికతను ఉపయోగించుకోవడం ద్వారా, భారతదేశం శక్తివంతమైన, ఏకీకృత భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తోంది. భారతీయ భాషలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం తన నిబద్ధతలో స్థిరంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. దాని సాంస్కృతిక, భాషా సంపదను స్వీకరించే 'విక్షిత్ భారత్' వైపు దేశాన్ని నడిపిస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.ం

## ధర్నా పేరుతో ట్రాఫిక్ జాం చేసిన సీఎంపై సీవీ ఆనంద్ కేసు పెట్టాలి: హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ట్రాఫిక్ జామ్ చేసినందుకు గాను చట్టానికి, రాజ్యాంగానికి లోబడి సీఎంపై సీవీ ఆనంద్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. చట్టం అందరికీ సమానమైనది నిజమే అయితే... చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టం కాకపోతే... ఈరోజు సీఎంతో పాటు ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలందరి పైనా కేసు నమోదు చేయాలని సవాల్ చేశారు.

డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి

అసెంబ్లీకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని హరీశ్ రావు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలపై కూడా తీవ్రంగా స్పందించారు. సభ్యులపై ఆరోపణలు చేయొద్దని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు రూలింగ్ బుక్ చూపించి చెప్పారని గుర్తు చేశారు. సుద్దులు మాకు చెప్పడం కాదు వారి సహచర మంత్రికి కూడా చెప్పాలని సూచించారు. వెంకట్ రెడ్డి కమీషన్ లిస్ట్ చదవమంటే తానూ చదువుతానన్నారు. కొంత మంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారని, సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదన్నారు. అసెంబ్లీ బయట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు పెట్టాలన్నారు.

# ఆటో నడుపుతూ అసెంబ్లీకి.. హాట్‌హాట్‌గా అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజి తరువాయి

లగచర్ల రైతుకు బేడీలు వేయడాన్ని నిరసిస్తూ చేతులకు బేడీలు వేసుకుని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు వచ్చారు. నేడు ఆటో డ్రైవర్ల సమస్యల చర్చకు డిమాండ్ చేస్తూ.. ఆటో డ్రైవర్ల ఖాకీ చొక్కాను ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆటో డ్రైవర్ చొక్కా ధరించి స్వయంగా ఆటో నడుపుతూ అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఆటో డ్రైవర్ల సమస్యపై చర్చించాలని పట్టుబట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ముందుగా బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఆటో డ్రైవర్ల సంక్షేమ కోసం బోర్డు ఏర్పాటుచేయడంతోపాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సభ్యులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందుచూపు లేకపోవడం వల్ల రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలు సైతం చేసు కుంటున్నారని వాయిదా తీర్మానంలో పేర్కొన్నారు. ఆత్మ హత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను బేషరతుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే.. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ప్రతీ ఆటో డ్రైవర్‌కు ఏటా రూ.12వేలు ఆర్థిక సహాయం అందించాలని పేర్కొన్నారు. అలాగే.. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. దీనిపై అసెంబ్లీలో చర్చించాలని ప్రతిపాదించారు. మరోవైపు.. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లపై హాట్‌హాట్‌గా చర్చ సాగింది. ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్ ఇచ్చేందుకు పాలకులు కమీషన్లు దండుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద సంచలన ఆరోపణలు చేశారు. ఈ



వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌దే కమీషన్ల ప్రభుత్వమని, గొర్రెల స్కీమ్ నుంచి మొదలుపెడితే దళితబంధు స్కీమ్ వరకూ వేల కోట్లను బీఆర్ఎస్ నేతలు వసూలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో వివేకానంద వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. వివేకానంద తన వ్యాఖ్యలను వెంటనే విత్ డ్రా చేసుకోవాలని, నోటీసులు లేకుండా ఇతరాలపై మాట్లాడవద్దని హితవు పలికారు. ఆటో డ్రైవర్లను కూడా బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలాగా.. లేకపోతే మరోలా ఉంటున్నారని అన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఫైర్ అయ్యారు. సభలో మీ ప్రవర్తన మార్చుకోకపోతే సస్పెండ్ చేయాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. అటు.. కేటీఆర్‌పైనా స్పీకర్ సీరియస్ అయ్యారు. 'కేటీఆర్.. ఇదేం పద్ధతి. అనవసర రాద్ధాంతం చేసి.. సభా సమయాన్ని వృథా చేయొద్దు' అని స్పీకర్ సూచించారు. అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, గొడవ పెడితే.. మైక్ ఇచ్చే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సీనియర్ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తులు, జూనియర్ సభ్యులకు నేర్పించేది ఇదేనా అని మండిపడ్డారు. ఈ చర్చలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావుపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. మామ చాటు అల్లుడిగా ఉంటూ రూ.10వేల కోట్లు దోచుకున్న దొంగ హరీశ్ రావు అంటూ ఆరోపించారు. ఆ అవినీతిని తాము నిరూపిస్తామని చెప్పారు. దీనికి హరీశ్ రావు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అసెంబ్లీలోకి వచ్చే సభ్యులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. కొంత మంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారని, సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదని మండిపడ్డారు. సభ్యులపై ఆరోపణలు చేయొద్దని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు రూలింగ్ బుక్ చూపించి వెల్లడించారని గుర్తుచేశారు. సుద్దులు తమకు చెప్పడం కాదని, వారి సహచర మంత్రికి కూడా చెప్పాలని హితవు పలికారు. వెంకటరెడ్డి కమీషన్ల లిస్టు చదవమంటే.. తానూ చదువుతానని అన్నారు. అలాగే.. రాష్ట్రంలోని రోడ్లపైనా ప్రధానంగా చర్చ సాగింది. బీఆర్ఎస్ సభ్యుల ప్రశ్నలకు ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమాధానాలు ఇచ్చారు. విజయవాడను ఆరు లేన్ల హైవేగా మారుస్తున్నారని, ట్రిపుల్ ఆర్‌తోపాటు మరికొన్ని రోడ్లను అభివృద్ధి చేస్తున్నమని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్లను పట్టించుకోలేదన్నారు. ఏడేళ్లు అయినా ఉప్పల్ ఫ్లై ఓవర్‌ను పూర్తిచేయలేకపోయారన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7వేల కోట్లకు అమ్ముకున్నారని ఆరోపించారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో పేదల సొంతింటి కల సాకారం

### జిల్లా నాయకులు కృష్ణ నాయక్



**(నేటి శుభోదయ):** డిసెంబర్-18 ఆమనగల్లు:కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కృష్ణ నాయక్ అన్నారు.బుధవారం ఆమనగల్లు మున్సిపాలిటీ 6వ వార్డు గుర్రంగుట్ట కాలనీలో ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులపై అధికారులు సర్వేలో పాల్గొని పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పూసలి సత్యం,మద్దూరి శ్రీనివాసులు,పుల్లయ్య,వడ్డే తిరుపతయ్య,సుకన్య, ఇందిరమ్మ,పుట్ట మంగమ్మ,మున్సిపల్ సిబ్బంది సాయిరాం,మనీషా పాల్గొన్నారు.

## ప్రార్థన మందిరాలలో సీసీటీవీలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి..






సాధనాల వీరేంద్ర నేటి**(నేటి శుభోదయ):** డిసెంబర్ 18, 2024: బాలానగర్ సీఐ నర్సింహా రాజు నేరాల నియంత్రణలో సీసీటీవీలు కీలకంగా వ్యవహరిస్తాయని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని 120 డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బాలానగర్ పరధిలోని 14 చర్చ్ పాస్టర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సమాజ భద్రతలో భాగంగా ప్రతి చర్చ్ వారు సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్



సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు, అల్లర్లు, గొడవలు ఇతర నేరాలు సులువుగా నియంత్రించ వచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని చర్చ్ ప్రతినిధులు ముందుకు రావాలని, విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీస్ ప్రధానకార్యదర్శి ఎన్.వి. రత్నం, బాలానగర్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు స్వామి, పాస్టర్లు బి. శాంసన్, ఓఎంకే రాజు, జెర్రమయ్య, కె. ప్రసాద్, కె. రాజు, కృప రావు, సుందర్, సందీప్, అలెక్స్, జయప్రసాద్, ఏం. రాజు, విజయరాజు, వై.జి. కిషోర్ ఇతరులు పాల్గొన్నారు.

## నిరుపేదలు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగ పరుచుకోవాలి

### డిసిసిబి డైరెక్టర్,ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



**(నేటి శుభోదయ):** డిసెంబర్-18: కడ్తాల్:ఉప్పల చారిటబుల్ ట్రస్టు - కామినేని హాస్పిటల్ వారి సౌజన్యంతో ముద్విన్ గ్రామంలో విజయవంతంగా మూడో రోజు కొనసాగుతున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం.అందరూ బాగుండాలి- అందరూ ఆరోగ్యంగా ఉండాలనే సూక్తిని పాటిస్తూ కల్వకుర్తి నియోజకవర్గ నిరుపేద ప్రజల కోసం గ్రామ గ్రామాన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య



శిబిరాలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా అన్నారు.బుధవారం కడ్తాల మండలంలోని ముద్విన్ గ్రామంలో మూడు రోజులపాటు కొనసాగుతున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని మాడుగుల పిఎసిఎస్ చైర్మన్ తిరుమలరెడ్డి,మాజీ జెడ్పిటిసి జరుపుల దశరథ్ నాయక్ లతో కలిసి ఆయన సందర్శించారు.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేష్ ఏర్పాటుచేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 330 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్.అఖిల్,డా. అనిల్-భావని మరియు కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో రోగులను పరీక్షించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ముద్విన్ మాజీ ఉపసర్పంచ్ వినోద్,బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు డా.రాజు,పొట్టి శ్రీను,ఇ.అనిల్,జంగయ్య యాదవ్, జంగయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అర్థం వాసుదేవ్,నాయకులు అర్థం చంద్రయ్య,అర్థం యాదయ్య,వేముల రమేష్,అర్థం శ్రీను,అర్థం ప్రకాష్,బుచ్చిబాబు,ఆశ వర్కర్లు,పత్రిక మిత్రులు,గ్రామ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి



**(నేటి శుభోదయ):** డిసెంబర్-18 ఆమనగల్లు:మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామానికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను మాజీ జెడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి చెందిన శంకరయ్యకు రూ,,60000/- మరియు ఓర్సు పద్మకు రూ,,13000/- ల మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో షఫీ,రాములు,సత్యం,బుచ్చయ్య పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

### ఆమనగల్ మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్






**(నేటి శుభోదయ):** డిసెంబర్-18: ఆమనగల్లు:ఆమనగల్లు మండల పరిధిలోని చెన్నకేశవ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసినకిరాణా దుకాణాన్ని స్థానిక నాయకులు మురళితో కలిసి మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ ప్రారంభించారు.అనంతరం కిరాణా దుకాణం యజమాని దండుగుల రాములు ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ డైరెక్టర్ రమేష్ నాయక్,కాటమోని వెంకటేష్, దండగుల నరేందర్,వరికుప్పల కళ్యాణ్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం గ్రామ పంచాయితీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




విసన్నపేట**(నేటి శుభోదయ):** (ప్రతినిధి కమలాకర్):విసన్నపేట మండలం నరసాపురం రైతు సేవ కేంద్రం వద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏడిఏ శశికళ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీలో సాగు చేసే రైతులు అందరూ తప్పనిసరిగా పంటల భీమాను నమోదు చేయించుకోవాలని, రైతులు పంటల భీమా కట్టు కోవటానికి క్రాప్ ఇన్సూరెన్స్ కొరకు కావలసిన డాక్యు మెంటులు ఆధార్ కార్డ్, పొలం పాస్ బుక్ జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ మరియు రైతు సేవ



కేంద్రంలో ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ తో కామన్ సర్వీస్ సెంటర్ సి.ఎస్.సి లో రబీ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్లో పంట పొలాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సిందిగా శశికళ తెలియజేసారు. రైతు కట్టవలసిన ప్రీమియంవరి(గ్రామము యూనిట్)కి 126 రూపాయలు ఎకరానికి, మొక్కజొన్న(మండలము యూనిట్)గా 126 రూపాయలు ఎకరానికి అని తెలియచేస్తూ పంటలకు భీమా చేయుటకు చివరి తేదీ 31-12-2024 అని వివరించారు,కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తెలియజేసారు. అదేవిధంగా రైతులందరూ రబీ పంటకు ఇ-క్రోప్ లో నమోదు చేయించుకోవాల్సిందిగా,ఏ.ఒ రాజ్యలక్ష్మీ తెలియజేసారు తదుపరి విస్సన్నపేట మండలంలోని ఎరువుల షాపులను ఏడిఏ శశికళ, మండల వ్యవసాయ అధికారి రాజలక్ష్మి తనిఖీ చేశారు డిఏపి ఎరువుల బస్తాలను కంపెనీల వారిగా ఇన్ వాయిస్ లను మరియు స్టాకులు చెక్ చేసి శాంపుల్ తీసి పరీక్ష నిమిత్తం ఎరువుల ల్యాబ్ కి పంపిస్తున్నట్లు తెలియజేశారు.



## కామ్రేడ్ వినోద్ మిశ్రాకి ఘన నివాళి



విస్సన్నపేట**(నేటి శుభోదయ):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ విస్సన్నపేట మండల పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ వినోద్ మిశ్రా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం హరినాధ్ మాట్లాడుతూ కామ్రేడ్ వినోద్ మిశ్రా గొప్ప దార్శనికులనీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నారు,దివంగత నేత కామ్రేడ్ వినోద్ మిశ్రా 26వ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పిస్తూ సిపిఐ ఎంఎల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మహనీయుడని ప్రశంసించారు.వినోద్ మిశ్రా భారతదేశానికి హిందూమతోన్మాద ఫాసిజం ప్రమాదం గురించి ముందే హెచ్చరించారన్నారు.అద్వానీ రథయాత్ర చేసే సందర్భంలోనూ బాబ్రీ మసీద్ విధ్వంసం చేసినప్పుడు ఆయన ఫాసిజం గురించి హెచ్చరించారని హరినాథ్ గుర్తు చేశారు.విప్లవ వామపక్ష బావుటాను సమున్నతంగా నిలపడంలో ఆయన చేసిన కృషి మర్చిపోలేనిదన్నారు.ఆనాటి నుండి నేటి వరకు సిపిఐ ఎంఎల్ ఎనలేని త్యాగాలు చేసిందని దాని ఫలితమే 11 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు ఒక ఎమ్మెల్సీ బీహార్లో ను జార?ండ్లో ఇరువురు ఎమ్మెల్యేలను సాధించగలిగిందన్నారు. పార్లమెంటు పార్లమెంటేతర పోరాటాలతో సిపిఐ ఎంఎల్ తన ప్రత్యేకత సంతరించుకుంటోందని ఆయన అన్నారు.నేడు పెచ్చు మీరు తున్న హిందూ మతోన్మాద ఫాసిస్ట్ శక్తులను ఎదిరించటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని హరినాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూతం మారయ్య, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గోకారం గ్రామ సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**(నేటి శుభోదయ):** డిసెంబర్-18: వెల్దండ:కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్దండ మండలం గోకారం గ్రామానికి చెందిన సమస్యల గురించి ప్రత్యేకంగా అసెంబ్లీలో చర్చించడం జరిగింది.డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కారణంగా చెరువు తొలగింపుతో 1500 ఎకరాల భూములు నష్టపోగా, ప్రాజెక్టు లెవెల్ మార్పు కారణంగా భూములు మునిగిపోతున్నాయని తెలిపారు. గోకారం, ఎర్రవెల్లి మరియు ఎర్రవెల్లి తాండ గ్రామాలు ముంపు గురవుతున్నాయన్నారు.రోడ్డు మార్గం అధ్వానంగా తయారై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఆర్-ఆర్ పథకం కింద ఇండ్లు అమలు కాలేదని ఈ సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని కోరారు.

## కెటిఆర్ ను మర్యాదపూర్వక కలిసిన ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్ నాయక్



**(నేటి శుభోదయ):** డిసెంబర్-18: కడ్తాల్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావును లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.త్వరలో కడ్తాల్ మండలంలో పర్యటించేందుకు సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే కడ్తాల్ మండలంలో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముద్విన్ గ్రామంలో నిరుపేదరాలికి నిర్మించిన నూతన ఇంటిని ప్రారంభించేందుకు రావాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన కెటిఆర్ త్వరలోనే కడ్తాల్ మండలంలో పర్యటిస్తానని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రచారం



విస్సన్నపేట**(నేటి శుభోదయ):** (ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండల కేంద్రంలోనీ స్థానిక శ్రీ సిద్ధార్థ ఎలైట్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థ అధినేత మేడా మోహనరావు పూలదండలతో భారీ ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కరస్పాండెంట్ ఎం సత్యనారాయణ,కాజా శ్రీను,రమణ కుమార్,కుమార్,పరిశీలకులు చిట్టి బాబు,అశోక్ బాబు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో ఎన్టీఆర్ అభిమానులు నిరసన కార్యక్రమం



కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం,**(నేటి శుభోదయ):** నిన్న జరిగిన విలేకరులతో అసెంబ్లీ ఆవరణంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఎన్టీఆర్ ఘాటును తొలగించి అసెంబ్లీ సముదాయాలు కట్టాలి అనే వ్యాఖ్యలకు నిరసనగా ఈరోజు ఖమ్మం జిల్లాలోని ఎన్టీఆర్ అభిమానులు ఆందరూ కలిసి ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసన



కార్యక్రమం చేపట్టినారు ఈ కార్యక్రమానికి ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి ఘనంగా ఎన్టీఆర్కు నివాళు లర్పించారు.ఎన్టీఆర్ అభిమాన నాయకులు కేతినేని హరీష్ చంద్ర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అసెంబ్లీని లిసముదాయాలు కట్టాలని అన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించినారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు అభిమానులు ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమాని కేతినేని హరీష్ చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఒక యుగ పురుషుడని పేదవారి పెన్నిధి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువచేస్తూ ప్రజలకు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఉన్న నాయకుడని అంతేకాకుండా కూడు,గుడ్డ,నీడ కోసం ప్రజల్లో అనునిత్యం ఉంటూ ప్రజల గుండెల్లో నిలిచిన స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని మండిపడ్డారు. తెలుగువారి ఆరాధ్య దైవం స్వర్గే నందమూరి తారక రామారావు రాజకీయ నాయకుడు కాదు తెలుగువారి గుండెల్లో నిలిచిపోయిన మహోన్నత శిఖరం అని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు మందవరపు సుధాకర్, మీగడ రామారావు, మోతవరపు సుధాకర్, చింత నిప్పు నాగేశ్వరరావు అన్నేటి పృథ్వి కూచిపూడి జై, నల్లగండ్ల లక్ష్మణ్ , బోడిపూడి రవి, చల్లగుండ్ల రమేష్, తాళ్లూరి నారాయణరావు, నర్రాపునేని శంకర్, తదితరులు ఈ కార్యక్రమంలో

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ ర్యాలీ



దమ్మపేట ప్రతి నిది **(నేటి శుభోదయ):** స్థానిక మండల కేంద్రం లో గల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి యాంటీ డ్రగ్స్ ర్యాలీ నిర్వహించారు గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిస కాకుండా ఉండాలి అనీ అవగాహనా కార్యక్రమం నిర్వహించరు అలాగే ఎవరైనా గంజయి సేవిస్తున్న, గంజాయి సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిసిన స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలపగలరని కోరారు ఈ కార్యక్రమం లో దమ్మపేట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**(నేటి శుభోదయ):** డిసెంబర్:18 ఆమనగల్లు:మండల పరిధిలోని రాంనుంతల పెద్ద తాండ గ్రామంలో బాణావత్ సురేష్ ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. సోమ,నాగేందర్,రామ్ చందర్,అప్పి గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు,పడిపూజ,అభిషేకం, అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ పూజ కార్యక్రమంలో స్వాములు పాతకోట శ్రీశైలం, వంశీ, నరేష్ మరియు మాజీ సర్పంచ్ సోనా శ్రీను నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ చెక్ ల పంపిని కార్యక్రమం



దమ్మపేట ప్రతి నిది **(నేటి శుభోదయ):** స్థానిక మండల కేంద్రం లో ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా లక్ష రూపాయలు విలువగల చెక్ లను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అదేశాల మేరకు లబ్ది దారులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ది దారుల ఇంటికి వెళ్లి అందచేశారు ఈ కార్యక్రమం లో దమ్మపేట గ్రామకమిటీ అధ్యక్షులు చిన్నంశెట్టి చిట్టిబాబు, మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కక్కిరాల రమేష్, చిన్నంశెట్టి యుగంధర్ పగడాల రాంబాబు దమ్మపేట మాజీ సర్పంచ్ అంగోతు బాలాజీ, యువజన నాయకులు చామర్తి గోపి శాస్త్రి, రొయ్యల కుమార్, పగడాల కృష్ణారావు చక్కిరాల మల్లేశ్వరావు, పసుమర్తి చిన్నబాబు సేవాదళ్ సభ్యులు గట్ల సర్వేశ్వరావు, మళ్ళా చిన్న తదితరులు పాల్గొన్నారు

### పి.సి.సి అద్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు

## ఛలో రాజ్ భవన్ విజయవంతం...




పాలూరి వి.ఎ.వరప్రసాద్ శేరిలింగంపల్లి **(నేటి శుభోదయ):** డిసెంబర్ 18.2024.: శేరిలింగంపల్లి ప్రతినిధి.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పి.సి.సి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు కేంద్రంలో



అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రధాని మోది అదానీ కి కాంట్రాక్ట్ లు అడ్డు అదుపు లేకుండా అప్పనంగా దోచి పెడుతున్న సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా ఛలో రాజ్ భవన్ కార్యక్రమం ను చేపట్టిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి. నగేష్ నాయక్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్, ఎం.బి.సి ఛైర్మెన్ జెరిపేట్ జైపాల్, కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ రఘునాథ్ రెడ్డి, పిసిసి డెలిగేట్ సత్యం రావు, యువ నేత ఎం. రఘునాథ్ యాదవ్ ల మార్గ ర్గదర్శనం లో మాదాపూర్ సమావేశం అయ్యి అక్కడి నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజ్ భవన్ కి వేలాది గా వాహనాలలో తరలి వెళ్ళారు. వివిధ డివిజన్ లకి చెందిన నాయకులు , కార్యకర్తలు అభిమానులకోలాహలం తో రాజ్ భవన్ ఎదుట తమ నిరసన గళం విప్పారు. నగేష్ నాయక్ మాట్లాడుతూ అప్పనంగా దొడ్డి దారిన తమ మంది మగదుల కి అప్పనంగా అప్పజెప్పుతున్న కంపెనీ వ్యవహారాల పై పార్లమెంటరీ జాయింట్ కమిటీ జే.పి.సి ని ఏర్పాటు చేసి బిజెపి పార్టీ నిజాయితీని నిరూపించుకోవాలి అనే రాహుల్ గాంధీ సవాల్ ను స్వీకరించి తమ చిత్త శుద్దిని నిరూపించుకోవాలి అని సవాల్ చేశారు.

## నేడు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమంజయప్రదం చేయండి తిలక్

కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం**(నేటి శుభోదయ):** ఖమ్మంనగరంలో రాష్ట్ర వ్యవసాయశాకా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్రావు సూచన మేరకు కళ్యాణం లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం గురువారం సాయంత్రం 4 గంటలకు 17 డివిజన్ శ్రీనివాస నగర్ మెయిన్ రోడ్డు ఇటుకల ఫ్యాక్టరీ దగ్గర నుండి మొదలవుతుంది 30డివిజన్ 04:15 నిమిషాలకు 32 డివిజన్ 4:30, 33 డివిజన్ 4:45 నిమిషాలకు 36 డివిజన్ 5:00 నిమిషాలకు 46 డివిజన్ 5:15 నిమిషాలకు 47 డివిజన్ 5:30 నిమిషాలకు ముగుస్తుంది కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని చెక్కులు పంపిణీ చేస్తారని యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు.లబ్దిదారుల ఇంటి దగ్గరికి వచ్చి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది స్వీకరించేందుకు సకాలంలో ఇంటిదగ్గర ఉండవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సకాలంలో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా తిలక్ కోరారు

## మైలర్ దేవ్ పల్లిలో పుటపాట్లను తొలగించిన అధికారులు



రాజేంద్రనగర్ ప్రతినిధి(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్లో సాక్షాత్తు ఎమ్మెల్యే ఇంటి ముందు ఫుట్పాత్లను పోలీసుల బందోబస్తు నడుమ రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్



అధికారులు జెసిబి సహాయంతో కూల్చివేశారు. తమ ఇంటి ముందు ఫుత్పాట్లను తొలగించొద్దని చెప్పిన ఎమ్మెల్యే అక్కడినుంచి మెల్లగా జారుకున్నారు. గరీబోళ్ళు బతుకుతే ఎంత అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ జారుకున్నారు.మైలర్ దేవ్ పల్లి పోలీసుల సమక్షంలో ఏసీబీ సహాయంతో శివాజీ చౌక్ నుంచి రోడ్డు ఇరువైపులా ఉన్న ఫుట్పాత్లను కూల్చివేశారు. పోలీసులు అధికారులు, ఎమ్మెల్యే పైన దుమ్మెత్తి పోశారు. బాధితులు గరీబులు అంతా కలిసి చెప్పిన పబ్లిక్ ముంగట కూల్చొద్దని చెప్పి చాటుకు అధికారులకు కూల్చడం అంటూ ఆదేశాలు జారీ చేశారు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవ్పల్లి డివిజన్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇంటిముందు ఉన్న శివాజీ చౌక్ నుండి ఫుట్ పాట్లపై ఉన్న నిర్మాణాలను పోలీసుల సహాయంతో టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేయడంతో స్థానికంగా జరిగిన ఈ సంఘటన తో ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. వ్యాపార సముదాయాల కూల్చివేతతో సంఘటన స్థలంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది అప్పటికే ఎమ్మెల్యే ఇంట్లో ఉండగా తమకు న్యాయం చేయాలని వేడుకున్నరు. ఎమ్మెల్యే కూల్చివేత స్థలానికి వెళ్లి ఆపండి





అని చెప్పారు కానీ అధికారులు మాత్రము రోడ్డు ఫుట్ పాట్లు అక్రమ నిర్మాణాలను జెసిబి సాయంతో కూల్చివేశారు తిరిగి నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు అక్కడి నుండి లక్ష్మి కూడా వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మాణాల సముదాయాలను కూల్చివేశారు రోడ్డు పక్కన ఎవరైనా కబ్జాలకు పాల్పడితే వారిపై పీడియాక్టు నమోదు చేస్తామని పోలీసు అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది. మున్సిపల్ సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీతో దేశం ముక్కలు

- రాజ్యాంగాన్ని బలహీన పరిచి విధ్వంసం చేసే కుట్ర
- మతతత్వ హిందూత్వ రాజ్యాంగాన్ని తేవాలనే యత్నం
- కార్పొరేట్ శక్తుల కోసం లేబర్ కోడ్ లు, నల్ల చట్టాలు
- ఒకే ఎన్నికతో ఏకపార్టీ పాలన.. ప్రజాస్వామ్య విరుద్ధం
- రాష్ట్రంలో ప్రజాపాలనంటూనే నిర్బంధాలు
- తిట్ల దండకం తప్ప ప్రజా సమస్యల మాటెత్తట్లేదు
- సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభల్లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- భారీ ప్రదర్శనతో ఎరుపెక్కిన సత్తుపల్లి




కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం**(నేటి శుభోదయ):** బీజేపీ దేశాన్ని ముక్కలు చేసే శక్తి... కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరిచి విధ్వంసం చేసే కుట్ర చేస్తోందని సీపీఐ (ఎం) పొలిట్



బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ఆరోపించారు. కార్పొరేట్ శక్తుల కోసమే నాలుగు లేబర్ కోడ్ లు, మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చిందని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి లోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ మోరంపూడి పుల్లారావు నగర్, కొండపల్లి దుర్గాదేవి ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా 22వ మహాసభల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి రాఘవులు ప్రసంగించారు. దేశ సమైక్యతకు బీజేపీ ముప్పు పరిణమించింది అన్నారు. ఒకే దేశం.. ఒకే ఎన్నిక విధానం అత్యంత ప్రమాదకరమని పేర్కొన్నారు. దీనివల్ల ఏక పార్టీ పాలన వస్తుందని, దేశ రాష్ట్రాల్లో ఒకే పార్టీ.. అదీ బీజేపీ మాత్రమే ఉండేలా కుట్ర చేస్తుందని చెప్పారు. ఒకే ఎన్నిక విధానం వల్ల ప్రాంతీయ పార్టీల మనుగడకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో దేశ భవిష్యత్తుకు ప్రమాదం కలిగించే విధానాలను బీజేపీ తీసుకొస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచి ధ్వంసం చేసే కుట్రలకు పూనుకుంటోందని తెలిపారు. మతతత్వ, హిందుత్వ రాజ్యాంగాన్ని తీసుకురావాలని ప్రయత్నం కొనసాగుతోందని తెలిపారు. ప్రజాస్వామిక, లౌకిక, సామాజిక, సమైక్య, సోషలిస్టు విధానాలపై దాడులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ శక్తులు దోచుకోవడానికి వీలుగా నాలుగు లేబర్ కోడ్ ల తో పాటు మూడు వ్యవసాయ నల్ల చట్టాలు తీసుకువచ్చిందని తెలిపారు. రైతాంగం గిట్టుబాటు ధర చట్టానికి ముందుకు రాని బీజేపీ... రైతాంగ కౌన్సిల్ ద్వారా తిరిగి నల్ల చట్టాలు తెచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. జీఎస్టీ తరహాలో నల్ల చట్టాలు భారం కాబోతున్నాయని, పంట ధర నిర్ణయం రైతాంగం చేతుల్లో లేకుండా పోతుందని హెచ్చరించారు. పనికి ఆహార పథకాన్ని నిర్వీర్యం చేయాలనే కుట్ర సాగుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల హక్కులు హరించేందుకు ప్రయత్నిస్తోందన్నారు. భారతీయులను మతాల ఆధారంగా విభజించే కుట్ర బీజేపీ చేస్తోందన్నారు. ఈ దేశంలో ఉండాలంటే హిందువు లేదా హిందువుకు విధేయుడై ఉండాలనే విధానాన్ని ముందుకు తీసుకొస్తోందని తెలిపారు. దేశభక్తి, దేశ సమైక్యతకు కేంద్ర ప్రభుత్వ విధానాల ద్వారా ముప్పు తలెత్తనుందని హెచ్చరించారు. ప్రార్థన మందిరాల పరిరక్షణ చట్టం ను కాదని మసీదులను కూలగొట్టి దేవాలయాలను నిర్మించే సంస్కృతి ముందుకు వస్తోందని తెలిపారు. మైనార్టీ, దళితులపై కక్ష తీర్చుకునే పనికి పూనుకుంటోందన్నారు. యువతకు విద్యా, ఉద్యోగం, వృద్ధులకు పెన్షన్ హక్కులు ఉండాలని కోరారు. రాష్ట్రాలకు జాతీయ ఆదాయంలో 50 శాతం వాటా ఉండాలన్నారు.

### తిట్లపైనే దృష్టి... ప్రజా సమస్యలపై లేదు : తమ్మినేని వీరభద్రం

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ పరస్పరం తిట్టుకోవడం తప్ప ప్రజా సమస్యలపై దృష్టి సారించడం లేదని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ప్రజాస్వామ్యం పేర ఏడో గ్యారెంటీ ఇచ్చిన సీఎం నిర్బంధాలను యథాతథంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ తరహా లోని ఇప్పుడు కూడా మంత్రులు, ముఖ్యమంత్రి పర్యటన ఉన్నప్పుడు కమ్యూనిస్టు పార్టీల నేతలను అరెస్టు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. లగచర్ల విషయంలో సీపీఐ (ఎం) బృందం హెచ్చరిక నేపథ్యంలో ప్రభుత్వం వెనక్కు తగ్గినట్లు చెప్పారు. డైవర్షన్ పాలిటిక్స్ తో సమస్యలను పక్కదోవ పట్టించే చర్యలు కొనసాగుతున్నాయి తప్ప.. పరిష్కారానికి నోచుకోవడం లేదని తెలిపారు. రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ. 15,000 ఇస్తామన్న ప్రభుత్వం ఉన్న రూ.10 వేలను కూడా ఇవ్వటం మానేసిందన్నారు. ఫార్మా కంపెనీలు విడుదల చేసే విషాన్ని నియంత్రించకుండా మూసీ ప్రక్షాళన ఎలా సాధ్యమని ప్రశ్నించారు. రేవంత్ ను కేసీఆర్, కేసీఆర్ ను రేవంత్ లేకుండా చేస్తే అభ్యంతరం లేదు కానీ ప్రజా సమస్యలు నిర్లక్ష్యం చేస్తే జనం సహించబోరన్నారు. ఏడాది పాలనలో హామీలు అమలు చేయక




డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, వాగ్దానాలు చేసేటప్పుడు రాష్ట్రం రూ. 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్న విషయం తెలియదా? అని సీఎంను తమ్మినేని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి విగ్రహంపై చర్చించేందుకు ప్రతిపక్షాలను పిలిచి మాట్లాడిన సీఎంకు గ్రూప్-1, మూసీ, హైడ్రా వంటి కీలక అంశాలను ఎలా వదిలేస్తారని ప్రశ్నించారు. కమ్యూనిస్టుల బలం సీట్లలో లేదు గుండె ధైర్యం లో ఉందన్నారు. లగచర్లలో ఫార్మాసిటీ రద్దు సీపీఐ (ఎం) పర్యటన ద్వారా సాధించామన్నారు. పదవి నీడ లాంటిది.. మళ్లీ ఎర్రజెండాకు మంచి రోజులు రానున్నాయని, శ్రీలంక ఉదంతాన్ని వివరించారు. మూడు వారిన వృక్షాలు, ఆకురాల్చిన చెట్లు చిగుర్లు తొడిగిన మాదిరిగానే కమ్యూనిస్టులు మళ్ళీ పుష్పిస్తారనే ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు సాయిబాబు పిలుపునిచ్చారు.



### సత్తుపల్లి అరుణవర్ణం

మహాసభల ప్రారంభానికి ముందు సత్తుపల్లి బస్టాండ్ సెంటర్ సమీపంలో ఉన్న రావి వీర వెంకయ్య భవనం పార్టీ డివిజన్ కార్యాలయం నుంచి నిర్వహించిన ప్రదర్శనతో సత్తుపల్లి అరుణ వర్ణ శోభితంగా మారింది. 600 మందికి పైగా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు ఎరుపు రంగు దుస్తులతో నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. కోలాట నృత్యాలు, డప్పుల దరువుతో సాగిన ర్యాలీ అగ్రభాగాన తమ్మినేని, రాఘవులు, సాయిబాబు, బి. వెంకట్, పాలడుగు భాస్కర్, నున్నా నాగేశ్వరరావు, సోమయ్య, బుగ్గవీటి సరళ తదితరులు ముందు నడిచారు. బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ సిద్ధారం రోడ్ లోనే లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన సీపీఐ (ఎం) జెండాను పార్టీ సత్తుపల్లి డివిజన్ మాజీ కార్యదర్శి తాత భాస్కరరావు ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల కాలంలో మృతి చెందిన అమరుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేశారు. అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. సభ ప్రారంభానికి ముందు పార్టీ జిల్లా కార్యవర్గాన్ని రద్దు కోరుతూ నున్నా నాగేశ్వరరావు ఓటింగ్ నిర్వహించారు. వక్తలు, వివిధ కమిటీల బాధ్యులను వేదిక మీదికి ఆహ్వానించారు. పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సహా తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం తదితరులకు అమరులకు నివాళులు అర్పిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా.. ప్రతినిధులు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాయుడు వెంకటేశ్వరరావు స్వాగత ఉపన్యాసం చేశారు. రాష్ట్ర పరిశీలకుల ప్రసంగాల అనంతరం నున్నా నాగేశ్వరరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సభలో పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శివర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, పొన్నం వెంకటేశ్వర్లు, మాచర్ల భారతి, మూడ్ శోభన్, పి.నాగరాజు, జిల్లా నాయకులు వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, మోరంపూడి పాండురంగారావు, చింతలచెరువు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# 26న సిపిఐ ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేయండి




- -పాత ధర్నాచౌక్ నుండి భారీ ర్యాలీ
- -భక్తరామదాసు కళాక్షేత్రంలో సభ
- -సిపిఐ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

కొదుమూరి జగన్నాదం ,ఖమ్మం,**(నేటి శుభోదయ):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 26న ఖమ్మంలో ఆవిర్భావ సభను "నిర్వహిస్తున్నామని సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ విజ్ఞప్తి చేశారు. సిపిఐ ప్రజాసంఘాల సంయుక్త సమావేశం యర్రాబాబు అధ్యక్షతన బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ డిసెంబర్ 26కు పార్టీ ఆవిర్భావించి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 వ సంవత్సరంలోకి అడుగిడనుందని ఈ సందర్భంగా రెడ్పర్ట్ వాలంటీర్లు 100 మంది అరుణ పతాకాన్ని చేబూని ముందు వరుసలో ఉంటారని ఆ తర్వాత కోలాట, డప్పు దళాలు ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలతో ప్రదర్శన సాగుతుందని సురేష్ తెలిపారు. భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ప్రదర్శన సాగుతుందని ప్రదర్శన అనంతరం సభ =జరుగుతుందన్నారు. ఈ సభకు సిపిఐ జాతీయ నాయకులు హాజరుకానున్నారని సురేష్ తెలిపారు. 100 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీకి ఒక ప్రత్యేకత ఉందని ఇక్కడ భూ పోరాటాలు, సాయుధ తెలంగాణ పోరాటం తదనంతరం జరిగిన అనేక పోరాటాలకు ఐసిపిఐ నేతృత్వం వహించిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ సుదీర్ఘ ఉద్యమ చరిత్రలో ప్రతి పల్లె పాలు పంచుకుందని కమ్యూనిస్టు పార్టీ చరితలో ప్రతి పల్లెకు ఓ స్థానం ఉందని సురేష్ తెలిపారు. ఆవిర్భావ దినోత్సవాలు ఏడాది పొడవునా నిర్వహించి ప్రతి ఘట్టాన్ని నేటి తరానికి -తెలియజేయడంతో పాటు కార్యకర్తలను భవిష్యత్తు పోరాటాలకు కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలన్నారు. ప్రజా సంఘాలు ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సురేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి భాగం హేమంతరావు, ప్రజా సంఘాల నాయకులు కొండపర్తి గోవిందరావు, మహ్మద్ సలాం, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రామాంజనేయులు, పగడాల మల్లేష్, నానబాల రామకృష్ణ, ఇటికాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్ష పరిశోధనల్లో అమెరికాను అధిగమించిన చైనా



హైదరాబాద్ : అంతరిక్ష పరిశోధనల్లో అమెరికాను చైనా అధిగమించింది. తాజాగా డ్రాగన్ వ్యోమగాములు కై షూఝె, సాంగ్ లింగ్‌డాంగ్‌లు 9 గంటలపాటు సుదీర్ఘంగా స్పేస్ వాక్ చేసి చరిత్ర సృష్టించారు. వీరు షెంఝూ-19 అనే అంతరిక్ష నౌకా బృందంలో సభ్యులు. వీరు చైనాలో తయారు చేసిన ఫెయిటియాన్ రెండోతరం స్పేస్ సూట్లను ధరించారు. ఈ విషయాన్ని చైనా మ్యాన్‌డు స్పేస్ ఏజెన్సీ (సీఎంఎస్‌ఏ) వెల్లడించింది. చైనాకు చెందిన తియాంగాంగ్ స్పేస్ సెంటర్ రోబోటిక్ కెమెరా దీనిని చిత్రీకరించి బీజింగ్ ఏరోస్పేస్ కంట్రోల్ సెంటర్‌కు పంపింది. సాంగ్ లింగ్‌డాంగ్ మాజీ ఫైటర్ పైలట్. చైనాలో 1990ల తర్వాత పుట్టిన వారిలో స్పేస్ వాక్ చేసిన తొలి వ్యక్తిగా నిలిచారు. కై షూఝెకు అంతరిక్షంలో నడవడం ఇది రెండోసారి. 2022 నవంబర్‌లో 5.5 గంటలు ఈ ఫీట్‌ను చేశారు. వీరిద్దరూ అక్టోబర్ చివర్లో తియాంగాంగ్ స్పేస్ స్టేషన్‌కు చేరుకొన్నారు. ఏప్రిల్ 2025 వరకు అక్కడే ఉండొచ్చు. చైనా వ్యోమగాములు తొలిసారి 2008లో 20 నిమిషాలపాటు స్పేస్‌వాక్ చేశారు. గతంలో చైనాకు చెందిన షెంఝూ-18 మిషన్‌లో యె గాంగ్‌ఫూ, లిగువాంగ్‌సులు 8.23 గంటలు స్పేస్ వాక్ చేశారు. ఇప్పుడు దానిని కూడా అధిగమించారు. 2001 మార్చి 12 తేదీన అమెరికా వ్యోమగాములు జేమ్స్ వూస్, సుసాన్ హెల్మ్స్‌లు 8.56 గంటలు స్పేస్ వాక్ చేయగా.. తాజాగా దీనిని చైనా వ్యోమగాములు అధిగమించారు. నాడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం మిషన్‌లో భాగంగా వీరు స్పేస్ షటిల్ డిస్కవరీ బయట దీనిని నిర్వహించారు.

## జమిలిపై జెపిసి కమిటీలో ప్రియాంక గాంధీకి చోటు



న్యూఢిల్లీ : ఒకే దేశం, ఒకే ఎన్నికపై నియమించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)లో ప్రియాంక గాంధీకి చోటు దక్కినట్లు సంబంధిత వర్గాలు బుధవారం ప్ర కటించాయి. ప్రియాంక గాంధీతో పాటు సీనియర్ నేతలు మనీష్ తివారి, రణదీప్ సుర్జేవాలా, జార?ండ్ కాంగ్రెస్ ఎంపి సుఖ్‌దేవ్ భగత్‌లతో పాటు నాలుగో సభ్యురాలిగా ప్రియాంక గాంధీ పేర్లను ప్రతిపాదించినట్లు ఆ వర్గాలు తెలిపాయి. తఅణమూల్ కాంగ్రెస్ కూడా పలువురి పేర్లు ప్రతిపాదించింది. టిఎంసి నుండి సాకేత్ గోఖలే, కల్యాణ్ బెనర్జీలు ఉన్నారు. ఈ బిల్లులు రాజ్యాంగ విరుద్ధమని వయనాడ్ ఎంపి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ మీడియాతో అన్నారు. ఇది మన దేశ సమాఖ్య వాదానికి విరుద్ధం. ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వానికి లేదా పార్లమెంటుకు లోబడి ఉండవని టిఎంసి నేత కల్యాణ్ బెనర్జీ పేర్కొన్నారు. ఈ బిల్లులు రాష్ట్రాల అసెంబ్లీల స్వయంప్రతిపత్తిని తొలగిస్తాయని మండిపడ్డారు. ఇది ఎన్నికల సంస్కరణ కాదని, ఓ జెంటిల్‌మెన్ కలను, కోరికను నెరవేర్చడమేనని పరోక్షంగా ప్రధాని మోడీపై నిప్పులు చెరిగారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించేందుకు ఉద్దేశించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, అలాగే లోక్‌సభ ఎన్నికలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలకు కూడా ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని ప్రతి పక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రవేశపెట్ట డాన్ని వ్యతిరేకిస్తూ ఓటింగ్ కోరాయి. ఈ ఓటింగ్‌లో 269 మంది సభ్యులు రాజ్యాంగ సవరణ బిల్లును సమర్పిం చడానికి మద్దతు ఇచ్చారు. దీనికి మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. 198 మంది సభ్యులు బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించారు. ప్రజెంటేషన్ దశలోనే తీవ్ర వ్యతిరేకత రావడంతో, వివాదాస్పద బిల్లులను జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. నిబంధనల మేరకు తీర్మానం తీసుకురా నున్నట్లు మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు.

## ఏపీలో రెవెన్యూ సదస్సుల్లో ఏం చేస్తారంటే....!




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): 1. గ్రామ రెవెన్యూ మ్యాప్పు, ప్రభుత్వ, ప్రైవేటు భూముల మ్యాప్లను ప్రకటిస్తారు. 2. సదస్సులకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, అటవీ, దేవదాయ, వక్ఫ్ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు హాజరవుతారు. 3. భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసుల పేర్ల నమోదు, సరిహద్దు సమస్య, భూవిస్తీర్ణంలో తేడాలు, రీసర్వే జరిగిన గ్రామాల్లో రైతులకు ఇచ్చిన రికార్డుల్లో నమోదైన తప్పులు, భూకబ్జాలు, భూఆక్రమణలు, అసైన్డ్ భూముల పరాధీనం, ల్యాండ్ గ్రాబింగ్, నిషిద్ధభూముల 22(ఏ) జాబితా నుండి భూములు తొలగింపు వంటి తదితరాలపై బాధితుల నుంచి పిటిషన్లు తీసుకుంటారు. 4. ఎస్.ఎల్.ఆర్, అడంగల్, ఆర్ఆర్, 1-బి రిజిస్టర్, 22(ఏ) జాబితాలను అందుబాటులో ఉంచుతారు. 5. వాటిపై ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరిస్తారు. తహసీల్దార్ల నేతృత్వంలో అవసరమైతే భూములను పరిశీలనచేస్తారు. 6. పై పిర్యాదులను ఆన్లైన్లో పొందుపరుస్తారు. వీటిని ఆర్టీజీఎస్ విభాగం పర్యవేక్షిస్తుంటుంది. ఫిర్యాదు ఇచ్చిన ప్రజలకు వెంటనే రశీదు ఇస్తారు.

## జిల్లాలో ఆన్ కాల్ డ్రైవర్ల కోసం దరఖాస్తుల స్వీకరణ




### దరఖాస్తుల ఆహ్వానం!

విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): శ్రీకాకుళంలో 1-2వ డిపోలలో ఆన్ కాల్ డ్రైవర్లుగా పనిచేసేందుకు ఆసక్తి, అర్హత కలిగి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆర్టీసీ శ్రీకాకుళం 1-2వ డిపో మేనేజర్లు అమరసింహుడు, కె. ఆర్.యస్. శర్మ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నా రు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో డిసెంబరు, 24వ తేదీలోగా శ్రీకాకుళం 1-2వ డిపోల కార్యాలయాలలో సంప్రదించాలని కోరారు. హెవీ లైసెన్స్ వచ్చి 18 నెలలు పూర్తవ్వాలని, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫొటో, బ్లడ్ గ్రూప్ సర్టిఫికెట్, జన్యూన్ సర్టిఫికెట్లతో, 9959225608, 9959225609, 7382921647, 7382917289లో సంప్రదించాలని కోరారు.

## ఏపీ హైకోర్టు...హెూంగార్డు లకు గుడ్ న్యూస్ చెప్పిన హైకోర్టు




విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ): హెూంగార్డులకు ఏపీ హైకోర్టులో ఊరట కానిస్టేబుళ్ల భర్తీలో హెూంగార్డులను ప్రత్యేక కేటగిరీగా పరిగణించాలని హైకోర్టు ఆదేశం స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డును ఉన్నత న్యాయస్థానం ఆదేశం. ఆరు వారాల్లో ప్రత్యేక మెరిట్ జాబితా తయారీ పూర్తి చేయాలని స్పష్టం

# మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగేదెప్పుడు?




తెలుగునాట జాతీయ కాంగ్రెస్‌ను సవాలు చేస్తూ నలభై ఏళ్ళ క్రితం 'తెలుగుదేశం' (1982) ప్రాంతీయ పార్టీగా ఏర్పడితే, అప్పటి నుంచి వరసగా 'తెలంగాణ రాష్ట్ర సమితి' (2001) 'ప్రజా రాజ్యం' (2008) 'వైఎస్సార్ కాంగ్రెస్' (2011) 'జనసేన' (2014) ప్రాంతీయ పార్టీలుగా ఏర్పడ్డాయి. రాష్ట్ర విభజన (2014) జరిగాక, మొదటి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి 'టీఆర్ఎస్', రెండో ఎన్నికల్లో 'టీడీపీ'ని ఓడించి 'వైఎస్సార్‌సీపీ' రెండు రాష్ట్రాల్లోనూ అధికారంలోకి వచ్చాయి. అయితే, ఇప్పుడవి ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ, వాటికి ఒక సొంత రాజకీయ జాగా (పొలిటికల్ స్పేస్) ఉంది. దాన్ని- కాంగ్రెస్, కమ్యూనిస్టు, తెలుగుదేశం నుంచి అవి తీసు కున్నాయి. ఈ కాలంలో ఉత్తర భారత దేశంలో పలు రాష్ట్రాల్లో బీసీ, ఎస్సీ. కులాలు ముస్లిం మైనార్టీతో కలసి కొన్ని ప్రభుత్వాలు ఏర్పడడం చూశాం. కానీ ఇక్కడ ఈ వర్గాలు తమదైన జాగాను సృష్టించుకోలేకపోయాయి. అయితే, 1991లో దేశంలో మొదలైన ఆర్థిక సంస్కరణలతో వచ్చిన-సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకర ణలలో నుంచి వచ్చిన అస్తిత్వ వాదన దళిత స్పృహకు తోడై 1994 నాటికి రాష్ట్రంలో 'మాదిగ దండోరా' ఉద్యమం మొదలయింది. ఇలా 'ప్రాంతాల' విభజన ఉద్యమాల మధ్య, ఉప-కులాల విభజన 'డిమాండ్' వచ్చింది. తొంభై దశకంలో మొదలైన 'మండల్' తర్వాత వరసగా కనిపిస్తున్న చిన్న రాష్ట్రాలు, వర్గీకరణ వంటి 'డిమాండ్ల' ఒత్తిడి మధ్య 2004 నాటికే కాంగ్రెస్ సంకీర్ణ రాజకీయాలతో ఉనికిలో నిలవడానికి సిద్ధమయింది. చివరికి రాష్ట్ర విభజనతో ఏపీకి పరి మితమైన 'టీడీపీ'ది కూడా ఇప్పుడు అదే పరిస్థితి. అలా చంద్రబాబు నాయుడు వంటి సీనియర్ నాయకుడికి,మరో రెండు పార్టీలతో కలిసి అధికారాన్ని పంచుకునే సర్దుబాటుతో సంకీర్ణ ప్రభుత్వానికి సిద్ధమైతేగాని, చిన్న రాష్ట్రంలో కూడా గెలుపు సాధ్యం కాలేదు. రాష్ట్ర విభజన జరిగిన పదేళ్ళలోనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు తమ ఉనికిని కోల్పోయారు. ఈ రాజకీయ శూన్యత పూరించడానికి సిద్ధమైన మూడవ ప్రత్యామ్నాయం ఏది? మండల్ తర్వాత బీసీల రాజకీయ సర్దుబాటు అంటే, దాన్ని కొంతమేర అర్థం చేసుకోవచ్చు. కానీ, 80లలో దళిత మహాసభ, 90లలో 'మాదిగ దండోరా' రెండూ అప్పటి అధికార పక్షాల మీద పోరాటం చేసికూడా అవి తమదైన రాజకీయ జాగాను ఎందుకు ఇప్పటికీ స్థిరపర్చుకోలేక పోయాయి? సరే, అవి విఫలమైతే, ఆ 'జాగా' ఇప్పుడు ఎవరి స్వాధీనంలో ఉన్నట్టు? ఇది ఒక అంశం అయితే, 'దండోరా'కు సుప్రీం కోర్టు తీర్పు పరిష్కారం ఇచ్చాక అయినా, మాల-మాదిగలు కలసి తమ ఎదురుగా కనిపిస్తున్న 'రాజకీయ జాగా'ను పసిగట్టి, అందుకు అనుగుణంగా వ్యూహాలు ఎందుకు మార్చుకోలేపోతున్నారు? అందుకు సిద్ధం కావడానికి 2029 వరకూ ఉన్న వ్యవధి వీళ్ళిద్దరికీ చాలదా? లేక తెలంగాణలో కాంగ్రెస్ ద్వారా ఇప్పటికే మల్లు భట్టి విక్రమార్క (ఎస్సీ - మాల) ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు, ఇదే తమ వ్యూహం, రేపు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రూపంలో తమకు అప్పగిస్తుంది అనే ఆశ వారికి ఉన్నదా? అనే సందేహాలు కలుగుతాయి. అయినా ఎన్నికలు ముగిసిన అరు నెలలకే ఇటువంటివి ఆలోచించడానికి కారణం లేకపోలేదు. దక్షిణాదిలోకి ప్రవే శానికి భారతీయ జనతా పార్టీ హైదరా బాద్ 'సిటీ' ద్వారా... తెలంగాణను ఇప్పటికే లక్ష్యం చేసుకుంది. ఇక ఆంధ్ర ప్రదేశ్‌లో 2024 నాటికి 'సంకీర్ణం' పేరుతో టీడీపీ గరిష్ఠ స్థాయిలో సర్దుబాటు చేసుకుని సరిపెట్టుకోవలసిన పరిస్థితిని 'ఎన్డీఏ' స్వయంగా పర్యవేక్షించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు ఇంకా ఐదేళ్ళ వ్యవధి ఉన్నప్పటికీ, ఢిల్లీ నుంచి పెరుగుతున్న రాజకీయ ఒత్తిడితో కావొచ్చు, పరిపాలన కంటే, రాజకీయ క్రియాశీలతను పెద్దదిగా చూపడానికిప్రాధాన్యత కని పిస్తున్నది. సుప్రీంకోర్టు తీర్పు వల్ల వచ్చిన 'ఎస్సీ' వర్గీకరణ ఒక్కటే కాకుండా, నియోజకవర్గాల పునర్వర్గీకరణ వీరికి పొంచి ఉన్న మరో రాజకీయ అనివార్యత అయింది. ఈ నడుమ జనాభా లెక్కల సేకరణ పూర్తి అయితే, వర్ధమాన రాజకీయ ఆశావహులకు తాజా 'డేటా' వారి డిమాండ్‌కు కొత్త కొలమానం అవుతుంది.

# కర్షకుల పట్ల కనికరం లేని కాంగ్రెస్



సముద్రంలో తెరచాపతో నావ నడిపే నావికునికి గాలివాటాన్ని పసిగట్టి దాన్ని దరికి చేర్చే తత్వం సహజంగా ఉన్నట్టే.. సమస్య మూలాలు ఎరుకైనోడికి పరిష్కారం ఎరుకైతదట. అలాగే కొంతమందిలో నాయకత్వ లక్షణాలు సహజంగానే ఉంటాయి. అలాంటివారే విపత్కర పరిస్థితుల్లోనూ చాకచక్యంగా రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపుతారు. ఆ కోవకు చెందిన నాయకుల్లో కేసీఆర్ ప్రథమస్థానంలో ఉంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రస్తుత ప్రభుత్వ పాలనను పరిశీలిస్తే ఆ విషయం ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావస్తున్న సందర్భంగా ఇటీవల ప్రజాపాలన విజయోత్సవాలను పాలకులు పెద్ద ఎత్తున నిర్వహించారు. గద్దెనెక్కిన ఏడాదిలోనే ఊహకందని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ప్రజా విజయోత్సవాల పేరిట ఉత్తర ప్రగల్భాలు పలికారు. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలోని మరే రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా అభివృద్ధి చేసిందని, సంక్షేమ పథకాలు అమలుపరిచిందని, కేసీఆర్ హయాంలో తెలంగాణ అభివృద్ధికి నోచుకోలేదని అదిరిపోయే లెవెల్‌లో డప్పు కొట్టుకున్నారు. కానీ, వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. బీఆర్ఎస్ సర్కార్ పాలనలో పదేండ్ల పాటు స్వేచ్ఛగా ఊపిరిపీల్చుకున్న తెలంగాణ మళ్లీ ఎమర్జెన్సీ రోజులను చూస్తున్నది. నాటి నిర్బం ధ కాండను కాంగ్రెస్ సర్కార్ పాలన తలపిస్తున్నది. బందూకు లేని ప్రజాస్వామిక తెలంగాణలో వెనుకటి పోలీస్ కవాతుల శబ్దాలతో తెల్లవారే రోజులు వచ్చాయి. నయా ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. హక్కుల గురించి నిలదీస్తే బెదిరింపులకు దిగుతున్నారు. పోరాడితే సస్పెండ్ చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ నియంతృత్వ రాజ్యమే. నిర్బంధ సామ్రాజ్యంలో పన్నెండు నెలల్లో రెండు భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఫార్మాసిటీ తమకు వద్దని చెప్పినందుకు 40 మందికి పైగా లగచర్ల గిరిజన రైతులకు సంకెళ్లు వేశారు. వారిని జైల్లో నిర్బంధించి అరిగోస పెడుతున్నారు. రైతులకు గుండెపోటు వచ్చినా కనికరించకపోవ డం దారుణం. ఇండ్లు కోల్పోయి రోడ్డునపడ్డ బాధితుల ఆక్రోశం, ఇంటి యజమానుల ఆత్మహత్యలతో సర్వం కోల్పోయిన కుటుంబాల ఆక్రందనలు, నేతన్నల ఆత్మబలిదానాల శోకాలను వింటూ వికృతానందం పొందుతున్న పాలకుల తీరు ఉమ్మడి పాలనను గుర్తుచేస్తున్నది. ఇదిలా ఉంటే.. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ అంటూ హైడ్రా పేరిట హంగామా చేశారు. అప్పోసొప్పో చేసి కట్టుకున్న ఇండ్లను కూల్చి బీద, మధ్యతరగతి ప్రజలను నిస్సహాయులను చేశారు. వందల కుటుంబాలను రోడ్డున పడేశారు. దిక్కుతోచక చాలామంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఎంతటి దారుణం. గూడు లేనోనికి ప్రభుత్వం గూడు కల్పించాలె. అంతేగానీ, ఉన్న గూడును చెదరగొట్టకూడదు. కూడులేనోనికి సన్నబియంతో కూడుపెట్టాలె. అంతేతప్ప, కలుషితమైన బువ్వను తినిపించి పిల్లల ప్రాణాలను బలిగొనవద్దు. గుడ్డను ప్రసాదించాలె గానీ, ఇచ్చే గుడ్డ (బతకమ్మ చీర)ను లాక్కొని నేతన్నల చావులకు కారణం కావొద్దు. ఎన్నికల ముందు పిడికిలెత్తి మరీ గర్జించి చెప్పిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంటూ, కుటుంబ ఫంక్షన్‌ను రేవ్ పార్టీగా చిత్రీకరిస్తూ, కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తామని చెప్తూ అనవసరమైన అంశాలను తెరపైకి తీసుకొస్తూ ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారు. తద్వారా రేవంత్ కొత్త ట్రెండ్ సృష్టించారు. అసత్య ప్రచారాలు, అసాధ్యపు గ్యారెంటీ లు, అబద్ధపు పునాదుల మీద కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి అధికారాన్ని చేజిక్కించుకున్నారు. అయితే, అహంకార ధోరణితో విచక్షణ కోల్పోయి గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని అంగీకరించకుండా, కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలుచేయకుండా, ఆరు గ్యారెంటీల ఊసెత్తకుండా కాలం వెళ్లదీస్తున్నారు. కళ్లు మూసుకొని పాలు తాగే పిల్లి తననెవరూ గమనించడం లేదని భావించే చందంగా సాగుతున్న పాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. గత పదేండ్ల కేసీఆర్ పాలన ఎందరికో ఆదర్శం. తొమ్మిదేండ్లలో సాగు విస్తీ ర్ణం భారీగా పెరిగింది. 1.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అయ్యింది. రైతులకు నాణ్యమైన ఉచిత కరెంట్‌ను కేసీఆర్ సర్కార్ సరఫరా చేసింది. ఏటా ఎకరానికి రూ.10 వేలు పెట్టుబడిసాయం అందించింది. నిరుడు వానకాలం పంట నాటికీ సుమారు రూ.80 వేల కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమచేశారు. ఈ పథకాన్ని ఎన్నో రాష్ట్రాలు ప్రశంసించాయి. మోదీ సర్కార్ సైతం కాపీ కొట్టింది. రేవంత్ రెడ్డి కూడా రైతుబంధు స్థానే రైతుభరోసా పేరిట ఏటా ఎకరానికి రూ.15 వేలు ఇస్తానని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ చేస్తానని నూటొక్క దేవుళ్లపై ఒట్టేసి మాట తప్పారు. ఇక కౌలు రైతులు, ఉపాధి కూలీల సంగతి ఎప్పు డో మర్చిపోయారు. ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసినప్పటికీ, దాని వల్ల ఆటో డ్రైవర్ల జీవితం అస్తవ్యస్తమైంది. రాబడి లేక, బతుకు భారమై ప్రజాభవన్ సాక్షి గా ఆత్మహత్యలకు పాల్పడుతుండగా, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. పథకాలు అమలు చేస్తే కేసీఆర్‌లా చేయా లి. ఆయన తీసుకొచ్చిన అన్ని పథకాలు అద్భుతమైనవే. కానీ, ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేని కాంగ్రెస్.. కోడిగుడ్డుపై ఈకలు పీకినట్టు ఈ పథకాల వల్ల అధిక శాతం అనర్హులకు లబ్ధి జరుగుతున్నదని, నిధులు దుర్వినియోగమవుతున్నాయని దుష్ప్రచారం చేసింది. కానీ, కేసీఆర్ సర్కార్ పథకాల ఫలితాలు మన కండ్ల ముందే కనిపిస్తున్నాయి. రైతుబంధు వల్ల సాగువిస్తీర్ణం రెండింతలైంది, పంట దిగుబడి మూడింతలైంది. మొత్తంగా మన తెలంగాణ కోనసీమ ను మరిపించింది. అయినప్పటికీ, ఈ సంవత్సరం పంట దిగుబడి కాళేశ్వరం వల్ల రాలేద ని, కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వల్లనే 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం విడ్డూరం. బిడ్డెవరికి పుడితే ఏంటి పేరు తనదైతే చెల్లిపాయే అనే రీతిలో ప్రభుత్వం ఉంది. ఈ నేపథ్యంలో ఆరు గ్యారెంటీలిస్తానని చెప్పినోడిది నాలుకనా లేక తాటిమట్టనా అని తెలంగాణ ప్రజానీకం ప్రశ్నిస్తున్నది.

# కాంగ్రెస్ పతనావస్థకు బీజం



2004లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన రాహుల్.. టైమ్స్ ఆఫ్ ఇండియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రధాని కుర్చీ ఎక్కడం పెద్ద విషయం కాదు' అని అహంభావంతో సమాధానమిచ్చారు. తమ కుటుంబంలోని ముగ్గురు సభ్యులు ప్రధాని పీఠం ఎక్కి ఉండవచ్చు. అంతమాత్రాన తొలిసారి ఎంపీగా ఎన్నికైన వ్యక్తి అలా మాట్లాడటం దిగ్భ్రాంతికరం. నెహ్రూ-గాంధీ కుటుంబం మాత్రమే త్యాగాలు చేసినట్టు, దేశ ప్రజలకు వారే శిరోధార్యం అన్నట్టుగా వారు మాట్లాడటం సబబు కాదు. అయినా బయటివారు ప్రశంసించాలే గాని, ఆ కుటుంబ సభ్యులే

ఇందిరాగాంధీ తర్వాత కాంగ్రెస్‌కు 'బ్రహ్మాస్త్రం'గా ఆ పార్టీ నేతలు, మీడియా అభివర్ణించిన ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా పార్లమెంట్‌లో శుక్రవారం చేసిన తొలి ప్రసంగం తుస్సుమంది. వయనాడ్ ఉప ఎన్నికలో గెలిచాక ఆమెపై కాంగ్రెస్ నేతలు భారీగా అంచనాలు పెట్టుకున్నారు. కానీ, ఆమె ప్రసంగంలో కొత్తదనం గాని, దూకుడు గాని ఎక్కడా కనిపించలేదు. కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాలు మినహా పెద్దగా చెప్పుకోవడానికి గట్టి పాయింట్ ఏదీ కనిపించలేదు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన చర్చను ప్రతిపక్షాల తరఫున తొలిసారి ఎంపీగా గెలిచిన ప్రియాంకతో ప్రారంభించడమే కాంగ్రెస్ వైఖరి మారదని చెప్పేందుకు నిదర్శనం. అదే రోజు ఉదయం టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయడంతో ప్రియాంక ప్రసంగం మరుగున పడిపోయింది. సహజంగానే 'పుష్ప' నిర్బంధం, కోర్టు, ఆస్పత్రికి తరలింపు దృశ్యాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకున్నాయి.

స్వోత్కర్షతో మాట్లాడితే వారు నడిపే రాజకీయపక్షానికే నష్టం. తన తొలి ప్రసంగంలో నెహ్రూ, ఇందిర దేశానికి ఎంత మేలు చేశారనే విషయానికే ప్రియాంక ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. దేశంలో అనేక కీలక సంస్థలకు నెహ్రూ పునాదులు వేశారని చెప్పారు. అయితే, ఈ సంస్థలన్నీ స్వాతంత్ర్యం వచ్చాక జాతి లేదా దేశ నిర్మాణంలో భాగంగా అన్ని ప్రభుత్వ వ్యవస్థల సమష్టి కృషితో రూపుదిద్దుకున్నాయి. నెహ్రూ వంటి గొప్ప నేత స్మృతికి దీని వల్ల నష్టమే తప్ప మేలు జరగదు. ఇంకా చెప్పాలంటే ఈ ప్రచారమే దివంగత నేతలపై వ్యతిరేకతను పెంచుతున్నది. దాదాపు 17 ఏండ్లు ప్రధానిగా కొనసాగిన నెహ్రూ వంటి బడా నేతల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం. అందరూ తమ ముత్తాత ఘనతను తన మాదిరిగా గుర్తించాలని, కీర్తించాలని ప్రియాంక కోరితే అది జరగదు. సోనియా అయినా తన జీవితానుభవం నుంచి ఈ విషయం గురించి కూతురికి చెప్పాలి. 2004లో యూపీఏ సర్కారు అధికారం చేపట్టినప్పుడు ప్రియాంక మెట్టిన కుటుంబం తమ ఇంటిపేరు 'వధేరా'ను 'వాద్రా' గా మార్చుకుంది. అప్పట్లో ఒక ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక కుటుంబానికి పంపిన అధికార ఆహ్వాన పత్రికలో ఆమె పేరును ప్రియాంకాగాంధీ వధేరా అని రాశారు. అం దుకు ఒక అధికారిని బాధ్యుడిని చేస్తూ అతనికి కేంద్రం నోటీసు జారీచేసింది. ఈ వార్త మీడియాలో హల్‌చల్ చేయడంతో వెంటనే దాన్ని వాపసు తీసుకున్నది. ఈ ఘటన ప్రియాంక దూకుడు వ్యవహారశైలికి తార్కా ణం. ఈ 20 ఏండ్లలో ప్రియాంక, రాహుల్ ఇంకా నేల మీద నడవకుండా అదే ధోరణిలో వ్యవహరించడం ఆ కుటుంబ దీనావస్థను గాక వారు సారథ్యం వహించే కాంగ్రెస్ పతనావస్థకు అద్దం పడుతున్నది. గతవారం లోక్‌సభలో అరగంట పాటు సాగిన ప్రియాంక ప్రసంగం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపలేకపోయింది. ఆమె నాయనమ్మ ఇందిర ప్రధాని పదవి చేపట్టిన మొదట్లో మాట్లాడేందుకు ఇబ్బంది పడ్డారు. అందుకే సోషలిస్టు దిగ్గజం రామ్ మనోహర్ లోహియా ఆమెను తరచూ 'గూంగీ గుడియా' (మూగబొమ్మ) అని అభివర్ణించేవారు. కాలక్రమంలో ఇందిర గంభీరంగా, పద్ధతిగా మాట్లాడటం అలవర్చుకున్నారు. మాజీ ప్రధానులు చంద్రశేఖర్, పీవీ నరసింహారావు, వాజపేయి వంటి గొప్ప వక్త కాకున్నా పార్లమెంటులో ఇందిర బాగానే నెట్టుకురాగలిగారు. ప్రియాంక తన వాగ్ధాటితో జాతిని ఉర్రూతలూగిస్తారని ఎవరూ ఆశించలేదు. కానీ, మరీ పాత రికార్డు వేసినట్టు మాట్లాడతారని కాంగ్రెస్ నేతలే ఊహించలేదు. సోమవారం నాడు ప్రియాంక పార్లమెంటుకు వెళ్లినప్పుడు ఆమె భుజంపై నుంచి వేలాడుతూ ఉన్న అందమైన సంచిపై ఆంగ్లంలో 'పాలస్తీనా' అని రాసి ఉన్న అక్షరాలు కనిపించాయి. పెద్దగా శ్రమ లేకుండా పేరు సంపాదించాలనే ఆమె ధోరణిని అవి సూచిస్తున్నాయి. కష్టపడకుండా రాజకీయాల్లో ఎదగడం కష్టమనే వాస్తవాన్ని ప్రియాంకకు కాంగ్రెస్ సీనియర్లు చెప్తే మంచిది. లోక్‌సభలో తొలి ప్రసంగంతోనే ఆమె రాజకీయ సత్తా ఏంటో అంచనా వేయడం న్యాయం కాదు. కానీ, 1998లో రాయ్‌బరేలీ స్థానంలో ప్రచారంతో ప్రియాంక రాజకీయ జీవితం ప్రారంభమైందనేది వాస్తవం. ఇప్పటికే ఆమె ఐదు దశాబ్దాల జీవన ప్రయాణాన్ని దాటారు. ఈ విషయాన్ని గుర్తిస్తే కాంగ్రెస్‌కే కాదు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకూ మేలు జరుగుతుంది.

## అంబేద్కర్ గురించి కాంగ్రెస్ దురుద్దేశపూర్వకంగా అబద్ధాలు చెబుతోంది



న్యూఢిల్లీ : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. అమిత్ షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ పార్లమెంటు వెలుపల ఇండియా బ్లాక్ నేతలు బుధవారం నిరసనలు చేశారు. ఈ నేపథ్యంపై అమిత్ షా వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసనలపై ప్రధాని నరేంద్రమోడీ స్పందిచారు. దళితుల ఐకాన్ అయిన అంబేద్కర్ వారసత్వాన్ని తుడిపెట్టడానికి కాంగ్రెస్ డర్టీ ట్రిక్స్ ప్లే చేసిందని మోడీ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'కాంగ్రెస్.. దాని కుళ్లిన పర్యావరణ వ్యవస్థవారి దురుద్దేశపూరిత అబద్ధాలు.. వారి అనేక సంవత్సరాల దుర్మార్గాలను దాచిపెడుతుందని ముఖ్యంగా వారు అంబేద్కర్‌ని అవమానించారని చెబుతుంటే.. వారు తీవ్రంగా తప్పుపడుతున్నారు. డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి, ఎస్సీఎస్టీ వర్గాలను కించపరచడానికి ఒక రాజవంశం నేతృత్వంలోని ఒక పార్టీ (కాంగ్రెస్) సాధ్యమైన ప్రతి డర్టీ ట్రిక్‌లో ఎలా మునిగిపోయిందో భారతదేశ ప్రజలు చాలాసార్లు చూశారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ నిరాకరించింది' అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ఎస్టీ,ఎస్టీ వర్గాలపై అత్యంత దారుణమైన హత్యాకాండలు జరిగాయి. ఈ విషయాన్ని వారు తిరస్కరించలేరు. ఏళ్లతరబడి అధికారంలో కూర్చున్నారు కానీ.. ఎస్టీ, ఎస్టీ వర్గాలకు సాధికారత కల్పించేందుకు వారు ఏమీ చేయలేదు అని మోడీ ఎక్స్ పోస్టులో తీవ్రంగా విమర్శించారు. కాగా, భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా పార్లమెంటు ఉభయ సభల్లో చర్చ జరిగింది. అయితే రాజ్యసభలో ఈ అంశంపై మంగళవారం చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. 'పదే పదే అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అని జపం చేస్తుంటారు. అంబేద్కర్ పేరుకు బదులు భగవంతుని పేరుని చాలాసార్లు చెబితే వారికి స్వర్గంలో అయినా స్థానం లభిస్తుందని' కాంగ్రెస్‌నేతల్ని ఉద్దేశించి ఆయన వ్యాఖ్యానించారు. అమిత్ షా వ్యాఖ్యలపై ఇండియా బ్లాక్ నేతలు మండిపడ్డారు. అమిత్ షా అంబద్కేర్‌ని కించపరిచారని, తక్షణమే ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం పార్లమెంటు వెలుపల నిరసనలు చేశారు.

## పార్లమెంట్ ఆవరణలో ఇండియా బ్లాక్ నిరసన




న్యూఢిల్లీ : కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలంటూ ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్ బుధవారం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక సహా పలువురు ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటాలతో చేబూని, జై భీమ్, అమిత్‌షా క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఆర్‌జెడి, డిఎంకె, ఆప్ పార్టీలు ఆందోళన చేపట్టాయి. మనుస్మృతిని విశ్వసించే వారు అంబేద్కర్‌తో విభేదిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా అమిత్‌షాపై విరుచుకుపడ్డారు. హెూం మంత్రి బాబాసాహెబ్‌ను అవమానించడం ద్వారా బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ పతాకానికి వ్యతిరేకమని, వారి పూర్వీకులు ఆశోక చక్రాన్ని వ్యతిరేకించారని మరోసారి రుజువైంది. భారత రాజ్యాంగానికి బదులు మనుస్మృతిని తొలిరోజు నుండే అమలు చేయాలని సంఘ్పరివార్ భావిస్తోందని అన్నారు. "నాలాంటి కోట్లాది మంది ప్రజలకు అంబేద్కర్ భగవంతుడి కంటే తక్కువేమీ కాదు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వెనుకబడిన తరగతులు , పేదలకు ఆయన ఎప్పటికీ గొప్పవాడేనని బిజెపి నేతలు అర్థం చేసుకోవాలి" ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు.

## జల్‌జీవన్ మిషన్‌కు రూ.70 వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరాం : పవన్




విజయవాడ : జల్‌జీవన్ మిషన్ కోసం రూ.70 వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. బుధవారం విజయవాడలో జల్‌జీవన్ మిషన్ అమలుపై గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో పవన్ మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్‌లో గత ప్రభుత్వం రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. నీటిని ఎక్కడి నుంచి తెచ్చుకుంటామనేది గుర్తించకముందే పైపులు వేశారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.70వేల కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను కోరగా, ఆయన పూర్తి వివరాలతో రావాలని సూచించినట్లు తెలిపారు. "జనవరి నెలాఖరుకు డీపీఆర్ తీసుకొని జల్‌శక్తి మంత్రికి ప్రతిపాదన పంపిస్తాం. జల్‌జీవన్ మిషన్‌ను మరింత బలోపేతం చేస్తాం. అనేకమంది అనుభవిస్తున్న నీటి సమస్య పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యంగా తీసుకోవాలి. రోజుకు మనిషికి సగటున 55 లీటర్ల పరిశుభ్రమైన నీటిని ఇవ్వాలనేది ప్రధాని మోడీ కల. నిరంతరం ప్రతిఒక్కరికీ నీటి సరఫరా ఉండాలనే ఆకాంక్షతో జల్‌జీవన్ మిషన్ ప్రారంభమైంది " అని పవన్ చెప్పారు.

## జమ్మూ కాశ్మీర్‌లో అగ్ని ప్రమాదం - ఆరుగురు మృతి



కథువా: జమ్మూ కాశ్మీర్‌లోని కథువాలో బుధవారం తెల్లవారుజామున ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో ఇద్దరు చిన్నారులు సహా ఆరుగురు వ్యక్తులు ఊపిరాడక మరణించారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు ఆసుపత్రి పాలయ్యారని వారు తెలిపారు. జిల్లాలోని శివ నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో ఉన్నవారు నిద్రిస్తున్న సమయంలో దట్టమైన పొగలు వ్యాపించాయి. తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో స్థానికులు మంటలను గమనించి ఇంటికి చేరుకున్నారని అధికారులు తెలిపారు. బాధితులను కతువాలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించగా, ఇద్దరు మైనర్‌లతో సహా ఆరుగురు మరణించినట్లు ప్రకటించారు. "పది మందిని ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆరుగురు చనిపోయారు, మరో నలుగురు గాయపడ్డారు" అని ఆసుపత్రిలోని సీనియర్ డాక్టర్ చెప్పారు. పొగ పీల్చడంతో ఊపిరాడక బాధితులు చనిపోయారని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని, కాలిన గాయాలు ఏవీ నివేదించలేదని డాక్టర్ తెలిపారు.

# ఆగిన సంగీత ఝరి



తన మహెూన్నత ప్రతిభా పాటవాలతో దేశ విదేశాల్లో కోట్లాది మంది మనసుల్ని గెలుచుకున్న సంగీత భానుడు అస్తమించాడు. భారత శాస్త్రీయ వాయిద్య కళను ప్రపంచానికి చేరువ చేసిన మ్యూజిక్ మాస్ట్రో, తబలా వాయిద్య మాంత్రికుడు ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ నిష్క్రమణతో తబలా మూగబోయింది. తోడు వాయిద్యంగా ఉన్న తబలాకు ప్రత్యేక గుర్తింపుతెచ్చిన అద్వితీయ ప్రతిభావంతుడు ఇకలేరన్న వార్త ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచింది. ఆల్‌టైం గ్రేట్ తబలా విద్వాంసుడిగా పేరొందిన ఉస్తాద్ అల్లారఖా ఖాన్ కుమారుడైన జాకీర్ హుస్సేన్ అల్లారఖా ఖురేషికి పసిబిడ్డగా ఉన్నప్పుడే తబలాతో ఏర్పడిన అనుబంధం, అంతకు మించిన అకుంఠిత దీక్ష, అద్వితీయ ప్రతిభ ఆయన్ను సంగీత ప్రపంచంలో శిఖరాగ్రాన నిలిపాయి. శాస్త్రీయ వాయిద్య కళాకారులకిచ్చే బిరుదైన 'ఉస్తాద్' అని కాకుండా జాకీర్ బారు అని పిలవాలని కోరుకోవడం ఆయన వినమ్రతకు, విశ్వమానవ సౌభ్రాతృత్వానికి నిదర్శనం. ఆసుపత్రి నుంచి ఇంటికి తీసుకొచ్చినప్పుడు ముస్లిం సంప్రదాయం ప్రకారం తండ్రి కొడుకు చెవిలో 'కల్మా' చదివి, పేరు పలికి లోపలికి తీసుకెళ్లాలి. ఉస్తాద్ అల్లా రఖా తన కొడుకు చెవిలో తబలా జతులు వినిపించాడట. ఇదే మిటని భార్య ప్రశ్నిస్తే 'నా ప్రార్థనలు ఇవే.. నేను ప్రార్థన చేసే విధానం ఇదే' అన్నాడట. తనకు గురువుల నుంచి సంక్రమించిన జ్ఞానాన్ని కొడుకుకు పంచాలన్న ఆయన తపన తండ్రికి మాట రాకూడదన్న పట్టుదల జాకీర్‌ను జగద్విఖ్యాతం చేశాయి. మూడేళ్లకే తబలాను మీటిన ఆ పసివేళ్లు ఏడేళ్లకే అకుంఠిత దీక్షతో సాధన చేశాయి. పన్నెండేండ్లకే ప్రదర్శనలిచ్చాయి. అన్ని మతాలు, అన్ని ధోరణుల విద్వాంసులతో అతి సులువుగా కలిసిపోయి తన తబలాను వారి సంగీతానికి జత చేయగలగడం జాకీర్ ప్రతిభకు, సర్వమత సారం ఒక్కటేనన్న ఆధ్యాత్మిక భావనకు తార్కాణం. 'నేను స్కూల్‌కు వెళ్లే దారిలో చర్చిలో సంగీతం వినేవాణ్ణి. గుడిలో వినిపించే భక్తి గీతాలు ఆలపించేవాణ్ణి. ప్రపంచంలో ఏ మతమూ ఇంకో మతంపైన జబర్దస్తీ చేయదు. ఏ మతమైనా చెప్పేది నీ పొరుగు వారిని ప్రేమిం చమనే' అన్న ఆయన మాటలు మతం పేరుతో విద్వేష విషం చిమ్మే తిరోగమన వాదులకు చెంపపెట్టు. 1989లో ఢిల్లీలో ప్రముఖ నాటక రచయిత సఫ్దర్ హష్మీని కాంగ్రెస్ గూండాలు హత్య చేసినప్పుడు ఆయన సృజనాత్మకంగా నిరసన తెలిపారు. కుల, మతాలకు అతీతంగా అందరినీ ప్రేమించారు. తన స్నేహితుడైన ప్రముఖ సంతూర్ విద్వాం సుడు శివకుమార్ 2022లో మరణించినప్పుడు భౌతికకాయాన్ని భుజాలపై మోసి ప్రేమను చాటుకున్నారు. అందరూ వెళ్లిపోయినా చితిపక్కన విచారంగా నిలబడి కన్నీళ్లు పెట్టుకున్న ఫొటోలు వైరల్‌గా మారాయి. 'ఇదీ నిజమైన ఇండియా స్నేహానికి కుల, మత భేదాలు లేవు' అన్న నెటిజన్ల వ్యాఖ్యలు అక్షర సత్యం కదా!అందుకేనేమో క్రిస్టియన్ అయిన కథక్ నృత్యకారిణి ఆంటోనియా మిన్నెకోలాను వివాహం చేసుకున్నారు. తండ్రి అల్లారఖాకు అనారోగ్యం కారణంగా 19 ఏళ్ల వయసులో తొలిసారి అమెరికా వెళ్లి పండిట్ రవి శంకర్‌కు సహవాయిద్యం అందించే అవకాశం దక్కింది. ఆయనతోపాటు అలీ అక్బర్ ఖాన్, బీమ్‌సేన్ జోషి, మంగళం పల్లి బాలమురళీకృష్ణ, శివకుమార్ శర్మ వంటి భారతీయ సంగీత ప్రముఖులతోనే కాక అంతర్జాతీయ దిగ్గజాలందరి తోనూ చేసిన జుగల్ బందీలు అజరా మరంగా నిలిచాయి. పలు సినిమాలకు సౌండ్ ట్రాక్స్ అందించడం, నటించ డమే కాకుండా మిస్టర్ అండ్ మిసెస్ అయ్యర్ వంటి చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించారు. 'వాహ్ తాజ్' వంటి ప్రకటనలతో దేశంలో ప్రతి ఇంటికీ చేరువయ్యారు. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్, సంగీత నాటక అకాడమీ, గ్రామీ వంటి లెక్కలేనన్ని పురస్కారాలను అందుకున్నారు. హిందూ, ముస్లిం శాస్త్రీయ సంగీత భాగస్వా మ్యాన్ని స్థిరంగా ప్రచారం చేయడంతోపాటు కొనసాగాలని కోరుకున్న కళా స్రష్ట. గాత్ర సంగీతమైనా, వాయిద్య సంగీతమైనా, జుగల్ బందీ అయినా, వ్యక్తిగత ప్రదర్శన ఇచ్చినా, ఫ్యూజన్ అయినా తనదైన శైలిలో రక్తికట్టించే ఆయన తబలా వాయిద్యం గాలిలో ఊగే గుబురు జుత్తు జనం కళ్లలో ఎప్పుడూ కదలాడుతూనే ఉంటాయి. వచ్చే ఏడాది ముంబైలో వరుసగా సంగీత కచేరిలిచ్చేందుకు సిద్ధమైన ఆ బహుముఖ ప్రజ్ఞాశాలి ఇంతలోనే అస్తమించడం సంగీత ప్రపంచానికి తీరని లోటు. సంగీతానికి భాష అంటూ ఉంటే అది ప్రేమ, ఐక్యత అని చాటిచెప్పిన జాకీర్ భారు ఎన్నటికీ సంగీత ప్రపంచంలో మకుటాయమానంగా వెలుగొందుతూనే ఉంటారు. కొత్త వెలుగులను అన్వేషించే భావి తరాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారు.

# కేరళలో 'బాల' వికాసం



కేరళలో 'బాల' వికాసంపాఠశాలలంటే? ఏడంతస్తుల భవనాలు, ప్రహరీ గోడలు, ఖరీదైన స్కూల్ యూనిఫామ్స్ కాదు. మానవ జీవితాలను తీర్చిదిద్ది, జాతి భవిష్యత్తును రూపొందించే జీవన నిలయాలు, చైతన్య కేంద్రాలు. మానవీయ విలు వల్ని పాదుకొలిపే ఆధునిక దేవాలయాలు. అలాంటి విద్యా విధానం కేరళ రాష్ట్రంలో ప్రత్యక్షంగా అధ్యయనం చేశాం.అక్టోబర్ 30,31న కోజికోడ్‌లో కేరళ బాల సంఘం ఏడో రాష్ట్ర మహాసభల సందర్భంగా సౌహార్ద సందేశకులుగా వెళ్లాము. అక్కడ ప్రపంచ మంతా ఒకే కుటుంబమనే విశ్వజనీన భావనకు పట్టం కడతారు. చదువులే కాదు, ఆటాపాటలతో పాటు జీవిత పాఠాలను నేర్పుతారు. తరగతి గదుల్లోనే నిజమైన పౌరులను తీర్చిదిద్దుతారు. మనిషి తత్వం, ప్రేమతత్వం, సోదరత్వం తోటివారికి తోడ్పడాలన్న ధృఢసంకల్పంతో ఏర్పడినదే కేరళ బాలసంఘం. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, జాతీయోద్యమ స్ఫూర్తితో ఉచిత ఆహారం, బస్సు సౌకర్యం, కుల, మత, ప్రాంత, భాష లింగ వివక్ష లేని ప్రపంచ శాంతి, ప్రకృతి పర్యావరణ ఎజెండాగా, ఆకలి, అనారోగ్యం, పేదరికం, నిరుద్యోగం, సంపూర్ణ అక్షరాస్యత దిశగా.. బాలల హక్కుల్ని వివరిస్తూ అడుగులు వేసింది. పల్లెల్లో ఉన్న ప్రతి పిల్లవాడికి భరోసా అయ్యింది. బాల సంఘం కేరళ మొత్తం విస్తరించింది. 14 జిల్లాలలో 210 ఏరియాలలో 2,279 గ్రామాలలో 31,258 యూనిట్స్‌లో 13 లక్షల బాలలతో విస్తరించింది. హరిపోటర్ నుండి అంతరిక్షం వరకు, గౌతమ బుద్ధుని నుంచి మహాత్మాగాంధీ వరకు, మాంటిస్సోరి నుండి గిజుబాయి వరకు ఎందరో మహనీయుల బాటలో బాల బాలికలను తీర్చిదిద్దుతున్నారు. అక్కడ పెద్దలు పిల్లలతో స్నేహం చేస్తారు. పిల్లలు చెప్పింది శ్రద్ధగా వింటారు. పిల్లల అభిప్రాయాలను తల్లిదండ్రులు పెద్దలు ఆచరించే సాంప్రదాయం వారి సంస్కృతిలోనే ఉంది. ఆంగ్లభాషతో పాటు అన్య భాషలు ఎన్ని నేర్చినా.. పాలనలో బోధనలో మాతృభాషపై మమకారం తగ్గలేదు. కేరళ స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ 2013లోనే ఉనికిలోకి వచ్చింది. బాల కార్మిక రహిత రాష్ట్రంగా బాల కార్మికుల అక్రమ రవాణాపై పోరాడేందుకు బాలల సంరక్షణ యూనిట్ ఏర్పడి, అక్రమ రవాణా, పిల్లలు యాచకత్వం, అర్ధాంతరంగా చదువు ఆపేసిన విద్యార్థుల సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిం చింది. డ్రాపౌట్స్ లేకుండా చూసే బాధ్యత చైల్డ్ హెల్ప్ డెస్క్, రెస్క్యూ ఫోర్స్ సహాయం సమన్వయంతో అధికారులు 24 గంటలు షిఫ్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు. బాల కార్మికుల జాడ కోసం వారానికి మూడు రోజులు తనిఖీలు నిర్వహిస్తారు. బాల్యం ఒక హక్కు, పిల్లల చదువుల ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించి "బాల్యం బడిలోనే" ఉండాలి. కేరళ సమాజాన్ని ఒప్పించి తీర్మానం చేశారు. పాఠశాల మాత్రమే పిల్లలను పట్టించుకునే ఏకైక సంస్థగా గుర్తించింది. పిల్లల సర్వతోముఖా వికాసానికి తగినట్టుగా పాఠశాలలను అభివృద్ధి చేసింది. అంతర్జాతీయ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారు. చదువుతోపాటు ఆటాపాటలు ఉంటాయి. ఆట స్థలాలు లేని స్కూల్స్‌కి అనుమతులుండవు. ప్రతి పాఠశాలలో పిఈటి, డ్రామా, స్క్రిప్ట్, డాన్స్ టీచర్ తప్పకుండా ఉండాలి. స్మార్ట్‌రూమ్స్ ఆధునిక విజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు శిక్షణా తరగతులు ప్రణాళిక ప్రతి బిడ్డకు ఉపయోగపడాలి. సమాజం భాగస్వామ్యం కాకుండా కేవలం ప్రభుత్వ కృషి ఫలితాలివ్వదు. అందుకే అన్ని రంగాల్లో ప్రజల భాగస్వామ్యంతోనే ప్రణాళికలు అమలు జరుగుతాయి. పిల్లల మనోధైర్యానికి మార్షల్ ఆర్ట్స్ ప్రాచీన నృత్యాలు, అర్థం కాని పాఠ్యాంశాలను కళారూపాల ద్వారా అర్థం చేయిస్తారు. ఆటాపాటలు నిత్యజీవితంలో భాగమే. 'సమగ్ర' అనే పోర్టల్ ద్వారా కేరళ విద్యాశాఖ వెయ్యికి పైగా ప్రభుత్వ పాఠశాలలను డిజిటల్ పాఠశాలలుగా మార్చి 45 వేల స్మార్ట్ రూమ్స్‌ను నిర్మించారు. లిటిల్ కైట్స్, ఐటి క్లబ్బులను, యూనిమేషన్స్, షార్ట్ ఫిలిమ్స్, సైబర్ భద్రత వంటి అంశాల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి విద్యార్థికి మధ్యాహ్నం భోజనం గుడ్డు, వారానికి ఒకరోజు చికెన్ మూడువేల మంది పిల్లలు ఒకేసారి కలిసి భోజనం చేసే డైనింగ్ హాల్, పేరెంట్స్ విజిటింగ్ హాల్, అతిపెద్ద కిచెన్, ఆధునిక సంగీత వాయి ద్యాల శిక్షణలు, ప్రతి స్కూల్లో ఇండోర్ స్టేడియం, విద్య ఒకటే కాదు, బహుళ వైవిధ్య శిక్షణలతో, ఏ విద్యార్థికి ఏ రంగంలో ఆసక్తి ఉంటే? ఆ రంగంలో తమ ప్రతిభాపాటవాలు, ఉపాధి అవకాశాలు ఒక్కమాటలో చెప్పాలంటే? ఒక నిరుపేద విద్యార్థికి అంతర్జాతీయ స్థాయి విద్య ఉచితంగా అందుతుంది. "వేనల్‌తుంబికల్" (వీధి నాటకాలు) ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలలో 210 బృందాలు నాలుగువేల మంది బాల కళాకారులు బాలల సామాజిక సమస్యలపై లక్షలాది మందితో ప్రదర్శనలిచ్చి పెద్దలకు సైతం చైతన్యం కల్పిస్తారు. ఆటాపాటల్లో సత్తా చాటుతున్న వారిని చిన్న వయస్సులోనే చేటరదీసి ప్రోత్సహిస్తున్నారు. శిక్షణలిచ్చి విశ్వ క్రీడల్లో విజేతలుగా నిలబెడుతున్నారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంప్‌లు, శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తున్నారు. మలయాళంలో బాల సాహిత్యా అకాడమీ ఏర్పడి, రచనలు, ముద్రణలు అక్కడి నుంచి వెలువడుతాయి. పుస్తక పఠనం, ప్రతి ఇంట్లో లైబ్రరీ, క్యాంపెయిన్ నిర్వహించి పఠనాసక్తిని పెంచుతారు. బాలల కార్యక్రమంలో కుటుంబాలు, పెద్దలు పాల్గొంటారు. రాజ్యాంగ పీఠికను చదివించడం బాలల అసెంబ్లీ, పార్లమెంటు కార్యక్రమాలు, లౌకిక, మానవత్వ, సమతా మమతల పండుగలు, వన భోజనాలు నిర్వహిస్తారు. సూర్య, చంద్ర గ్రహణాలు మూఢనమ్మకాలను సవాల్ చేస్తూ.. పదివేల మంది పిల్లలు రోడ్లు మీదికొచ్చి గ్రహణాన్ని వీక్షించారు. సైన్స్ వండర్ షోలతో కొత్త విషయాల్ని నేర్పిస్తారు. ఈ ప్రపంచం పిల్లలదే, ఎదగడానికి ఎల్లలు లేవు. విజ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో కేరళ ప్రణాళికాబద్ధంగా ముందడుగు వేస్తున్నది.

# పెరుగుతున్న పట్టణ జనాభా - 'కాగ్' ఆందోళన



మన దేశంలో నగరాలు, పట్టణాలు సుస్థిర అభివృద్ధిని సాధించి అహ్లాదకర జీవనానికి ఉపాధి, ఉద్యోగాల కల్పనకు నెలవులుగా బాసిల్లాల్సి ఉంది. కానీ ప్రభుత్వాల అలక్ష్యం, పట్టణ స్థానిక సంస్థ దౌర్బల్యం, యంత్రాంగం ఉదాసీనత, వ్యవస్థీకృత అవినీతి మూలంగా ఇవి జీవకళను కోల్పోతున్నాయి. ఒకవైపు ఆదాయాల కొరత, మరో వైపు కిక్కిరిసిన జనసాంద్రతతో పట్టణాలు, నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. వీటికి తోడ్పాటునందించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకునే మార్గాలు, రాజ్యాంగం ద్వారా కల్పించ బడిన అధికారుల విభజన, స్వేచ్ఛ కల్పించాలి. బడ్జెట్‌లో నిధులు, వాటాలు పెంచాలి. తద్వారా మౌలిక వసతుల కల్పన పెరుగుతుంది. వ్యవస్థాగత నిర్లక్ష్యం మూలంగా చెరువులు,నాళాలు కబ్జాల కారణంగా వానాకాలంలో కొద్దిపాటి వర్షాలకే వరద నీరు ముంచెత్తడంతో పట్టణాలు,నగరాలు జనావాసాలకు వరద నీరు ముంచేస్తుంది. దీంతో కాలనీలు, రోడ్లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు, నాలాల ఆక్రమణలతో పట్టణ, నగర ప్రజల్ని ఎప్పుడు ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అనే అంతుపట్టని వాతావరణం కనిపిస్తుంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ బాలుడు నాలలో పడి శవమై తేలాడు. ఇలాంటి ఘటనలు ప్రతి ఏడాది ఏదో ఓచోట జరుగుతూనే ఉన్నాయి. బాధిత కుటుంబాలకు కన్నీళ్లే మిగులుస్తున్నాయి.ప్రణాళిక బద్ధమైన పట్టణీకరణతోనే ప్రజా జీవితాలు మెరుగుపడటంతో పాటు ప్రగతి ప్రస్థానం చురుగ్గా ముందుకు సాగుతుంది. పర్యావరణాన్ని దెబ్బతీయని రీతిలో వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, సంపదను సృష్టించడం తద్వారా అభివృద్ధికి నాందిగా మారుతాయి. అంతే కాదు, దేశంలోని గ్రామీణ ప్రజల జీవితాలు ఆర్థిక ఒడిదుడుకులతో ఉద్యోగ, ఉపాధి అవ కాశాల అన్వేషణలో పట్టణాల, నగరాల బాట పడుతున్న వారి సంఖ్య నానాటికి పెరిగిపోతోంది. ఈ వలసలతో పట్టణ భారతం జనాభా రాబోయే కాలంలో 90 కోట్లకు చేరుతుందని పరిశీలనలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో పట్టణాల, గ్రామాల మధ్య అభివృద్ధిలో సమతూకం పాటించాలి. పట్టణా(నగరా)ల్లో పెరుగుతున్న జనాభా తగినట్లుగా వసతుల కల్పనపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలి. దేశవ్యాప్తంగా నగర, పట్టణ స్థానిక సంస్థల్లో పరిస్థితులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఆందోళన వ్యక్తం చేస్తుంది. వనరులకు వ్యయానికి మధ్య తీవ్ర అంతరాన్ని కాగ్ ఎత్తి చూపింది. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని పట్టణ స్థానిక సంస్థల్లో ఈ అంతరం 42 శాతంగా ఉందని గుర్తించింది. ఇవి చేసే వ్యయంలో 29శాతం మాత్రమే ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి పనికి వెళ్తున్నదని వివరించింది. వీటిలో పనిచేసే సిబ్బందిలో సగటున 37శాతం ఖాళీలు ఉన్నాయి.రెండు తెలుగు రాష్ట్రాలతో సహా 18 రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉంది. మనదేశంలో పట్టణ స్థానిక సంస్థల అధికారాన్ని కల్పించే 74వ రాజ్యాంగ సవరణ 1993లో అమల్లోకి వచ్చింది. అయితే, 31 ఏండ్ల తర్వాత కూడా ఈ 18 రాష్ట్రాలు ఈ చట్టాన్ని పూర్తిగా అమలు చేయడం లేదని కాగ్ గుర్తించింది. 18 రాష్ట్రాల్లో 74 వ రాజ్యాంగ సవరణ అమలు విషయంలో ఆడిట్ నివేదికల పోలికలను కాగ్ ఇటీవల విడుదల చేసింది. తెలంగాణ, ఏపీలతో పాటు అస్సాం, ఛత్తీస్‌గఢ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్, కేరళ, కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిస్సా, పంజాబ్, రాజస్థాన్, తమిళ నాడు, త్రిపుర, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మొత్తం 393 పట్టణ స్థానిక సంస్థ(యూఎల్‌ఎస్ జీ)లను ఇది కవర్ చేసింది. కాగ్ సమాచారం ప్రకారం.. పట్టణ సంస్థలు సగటున 32శాతం రెవెన్యూ సొంతంగా సమకూర్చుకుం టున్నాయి. మిగతాది, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తుంది. పదహారు రాష్ట్రాల్లోని పట్టణ సంస్థలకు నియామకాల విషయంలో ఎలాంటి అధికారం లేకపోవడం గమనార్హం. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాష్ట్రాలు.. పట్టణ స్థానిక సంస్థలకు పద్దెనిమిది పనుల్ని పంపిణీ చేయాలి. అందులో పట్టణ ప్రణాళిక, భూమి విని యోగం, నిర్మాణ నియంత్రణ, నీటి సరఫరా, ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక, ప్రజారోగ్యం వంటివి ఇందులో ఉంటాయి. నాలుగు మాత్రమే పూర్తిగా స్వయం ప్రతిపత్తితో ఉన్నాయని కాగ్ పేర్కొన్నది. ప్రణాళిక వంటి కీలకమైన విధుల్లో రాష్ట్రాలు పట్టణ స్థానిక సంస్థలను భాగస్వామ్యం చేయాలని కాగ్ సిఫారసు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇన్నాళ్ల నిర్లక్ష్యం, రాజకీయ గ్రహణం వీడాలి. రోజురోజుకూ పెరిగిపోతున్న పట్టణ జనాభాకు ప్రణాళికాబద్ధమైన ప్రగతి చాలా అవసరమన్నది గుర్తించాలి.

# కూటమి ఎమ్మెల్యే..

## అక్రమ డబ్బు లెక్కలకు మిషన్లు కొన్నారట




తూర్పుగోదావరి: రాష్ట్రంలో అత్యంత అవినీతి  ఎమ్మెల్యే ఎవరు అనే పోటీ పెడితే ఆదిరెడ్డి వాసునే మొదటి స్థానంలో ఉంటాడని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్. డంపింగ్ యార్డ్ కాంట్రాక్టర్ వద్ద స్థానిక ఎమ్మెల్యే రెండు కోట్లు డిమాండ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. అలాగే, ఇసుక నుంచి వచ్చే డబ్బులు లెక్క పెట్టలేక ఆదిరెడ్డి మూడు కరెన్సీ లెక్కించే మిషన్లు కొనుగోలు చేశారట అని వ్యాఖ్యలు చేశారు. రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..‘దళిత యువకుడిపై కూటమి ప్రభుత్వం జాత్యహంకార ధోరణి చూపించింది. రాజమండ్రిలో దళిత యువకుడుపై జరిగిన ఘటనపై ఢిల్లీలో ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశాం. జనవరి మూడో వారంలో కమిషన్ ఏపీకి రానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే ఉన్నతాధికారులకు నోటీసులు జారీ చేశారు. సర్దార్ గౌతులచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన బీసీ మంత్రులు మూడుసార్లు క్షమాపణ చెప్పాల్సి రావడం దారుణం. సామాజిక కార్యక్రమాలకు అన్ని పార్టీల నాయకులు హాజరుకావడం పరిపాటి. బీసీ నాయకులపై జాతి దురహంకారం చూపిస్తున్నారా?. కమ్మ గ్లోబల్ సమిట్‌లో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు. అప్పుడు ఎందుకు అడ్డు చెప్పలేదు?. బీసీల పట్ల కూటమి ప్రభుత్వం అణుగదొక్కే వైఖరి అవలంబిస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలో ఈవీఎం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు దందాల లిస్ట్ లెక్కలేనంత ఉంది. కోటిలింగాల ఘాట్ నుండి ఫోర్త్ బ్రిడ్జి వరకు ఉన్న 15 ర్యాంపుల్లో డ్రెడ్జింగ్ చేసి 800 లారీలు ప్రతిరోజు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. ఇక్కడ ఎమ్మెల్యే మామూలు వసూలు అవుతోంది. లారీకి రూ.8500 తీసుకుంటున్నారు. స్థానిక ఈవీఎం ఎమ్మెల్యేకు రోజుకు ఈ ర్యాంపుల ద్వారా 24 లక్షలు రూపాయలు ఆదాయం వస్తో?ంది. ఆనంద నగర్ క్వారీ ప్రాంతాల్లో పేకాట క్లబ్బుల కూడా స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలతోనే నిర్వహిస్తున్నారు. ఇటువంటి ఎమ్మెల్యే అసెంబ్లీలో భూకబ్జాలు గురించి మాట్లాడటం హాస్యాస్పదం. ఎమ్మెల్యే వెనకాలే తిరిగే వ్యక్తులు అనేక చోట్ల భూకబ్జాలకు పాల్పడ్డారు. ఇసుక నుంచి వచ్చే డబ్బులు లెక్క పెట్టలేక స్థానిక ఎమ్మెల్యే మూడు కరెన్సీ లెక్కించే మిషన్లు కొనుగోలు చేశారట. సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు కంకణం కట్టుకున్న పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోనే అతిపెద్ద స్లాటర్ హౌస్ ఉంది. రోజుకు రెండు మూడు వందల గోవులు అక్కడ హతమైపోతున్నాయి. వాటి నిర్వాహకుడు రాజమండ్రి ఈవీఎం ఎమ్మెల్యే అనుచరుడే. దమ్ముంటే ఇప్పుడున్న పదవులకు రాజీనామా చేసి పేపర్ బ్యాలెట్‌తో పోటీకి రండి. నేను సవాల్ విసురుతున్నాను. డంపింగ్ యార్డ్ కాంట్రాక్టర్ వద్ద కూడా ఎమ్మెల్యే రెండు కోట్లు డిమాండ్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి అని కామెంట్స్ చేశారు.

## చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నిర్మాత దిల్ రాజు




**హైదరాబాద్, :** తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్?గా  ప్రముఖ టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు(వెంకట రమణ రెడ్డి) బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఆయనను ప్రభుత్వం ఈ పదవిలో నియమించగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఉదయం ఆయన ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ?సందర్భంగా అవకాశమిచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి దిల్ రాజు ధన్యవాదాలు తెలిపారు. తెలుగు సినిమా పూర్వ వైభవం తీసుకురావడానికి అందరి సహకారం అవసరమని దిల్ రాజు అన్నారు. తెలంగాణా సంస్కృతి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమ మద్రాస్ నుంచి వచ్చిన తర్వాతనే  గుర్తింపు వచ్చిందని.. ఇంకా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు పరిశ్రమ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ పదవి నా బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు. ఫిల్మ్ ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి మధ్యలో వారధిగా పనిచేస్తానని దిల్ రాజు హామీ ఇచ్చారు. సినీ పరిశ్రమలోని అన్ని విభాగాల సమస్యలతో పాటు డిస్ట్రిబ్యూటర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. కాగా.. ఈ రోజు దిల్ రాజు పుట్టినరోజు కావడం మరో విశేషం. ఈ విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా విషెస్ చెబుతున్నారు. ప్రస్తుతం ఆయన నిర్మించిన గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు వచ్చే ఏడాది పొంగల్‌కు విడుదల కానున్నాయి. నితిన్ హీరోగా నటిస్తున్న తమ్ముడు చిత్రానికి కూడా ఆయన నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

## పరిపాలనా సౌలభ్యం కోసమే భాషల ఫార్ములా: కిషన్‌రెడ్డి



ఢిల్లీ: దేశంలో ప్రాంతీయ భాషలను ప్రోత్సహించేందుకు మోదీ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. కేంద్రంలోకి బీజేపీ అధికారంలోకి వచ్చాకే 21 భాషలకు స్థానం దక్కిందన్నారు. అలాగే, భాషలు.. మన సంస్కృతి, వారసత్వాన్ని, మన జ్ఞాన సంపదకు నిలయం అని చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ..‘భిన్న సంస్కృతులు, భిన్న భాషల వైవిధ్యత గల దేశం భారత్. ప్రపంచవ్యాప్తంగా ఇంత వైవిధ్యత ఉన్న దేశం మరొకటి లేదు. 121 భాషలు, మన దేశంలో ఉన్నాయి. మన రాజ్యాంగంలో 14 అధికార భాషలుండేవి. మోదీ ప్రభుత్వం వచ్చాకా  21 భాషలకు స్థానం దక్కింది. భాషలు మన సంస్కృతి, వారసత్వాన్ని, మన జ్ఞాన సంపదకు నిలయాలు. ఎన్డీయే ప్రభుత్వం, వాజ్‌పేయి గారి నేతృత్వంలో ప్రాంతీయ భాషలకు సరైన ప్రాధాన్యత ఇచ్చారు. భాష మన సంస్కృతికి ఆత్మ వంటిదని వాజ్‌పేయి  చెప్పేవారు. జ్ఞానాన్ని ప్రసరింపజేసేందుకు 1835లో  మెకాలే ద్వారా భారత శాస్త్రీయ భాషల ప్రాధాన్యం తగ్గించే ప్రయత్నం జరిగింది. ఇంగ్లీష్‌కు ప్రాధాన్యత ఇచ్చారు. స్వాతంత్ర్యానంతరం.. 1956లో భాష ఆధారిత రాష్ట్రాల పునర్నిర్మాణం జరిగినపుడు.. దేశానికి సహకార సమాఖ్య, పాలనాపరమైన అంశాల కోసం భాష కీలకమైన అంశంగా మారింది. పాలనాపరమైన సౌలభ్యం కోసం మూడు భాషల ఫార్ములాను రూపొందించారు. ఈ ఫార్ములా వినియోగంలో ప్రజలు సంతృప్తిగా లేని కారణంగా మార్పులు తీసుకురావాలనే డిమాండ్ పెరిగింది. దీనికి అనుగుణంగా ప్రధాని మోదీ 2020లో ఎన్ఈపి-2020 నూతన జాతీయ విద్యావిధానం ద్వారా కనీసం రెండు ప్రాంతీయ భాషలను విద్యార్థులు నేర్చుకునేలా ప్రోత్సాహాన్ని అందించారు’ అని కామెంట్స్ చేశారు.

## అదానీ అవినీతిని మోడీ ఎందుకు ప్రశ్నించడం లేదు



హైదరాబాద్: ప్రధాని మోదీ, బీజేపీపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను కాంగ్రెస్ పార్టీ పెంపొందించిందని మోడీ, అదానీ కలిసి దేశ పరువు తీసేశారని విమర్శించారు. అదానీ అవినీతిని మోడీ ఎందుకు ప్రశ్నించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అదానీపై వచ్చిన ఆరోపణలు, మణిపూర్ అల్లర్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రాజ్ భవన్ సమీపంలో సీఎం భైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ పరువు మంటకలిపిన అదానీపై విచారణ జరపాలని రేవంత్ డిమాండ్ చేశారు. భారత వ్యాపార సంస్థలు అవినీతిలో కూరుకుపోయాయని ఆరోపించారు. అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్బీఐ నివేదించడంతో అమెరికా ప్రభుత్వం చర్యలకు పూనుకుందని చెప్పారు.

# బెబ్బులి బెదురుతోంది!

### ఎన్ఎస్‌టీఆర్‌లో పులి ఆవాసానికి, ఆహారానికి పెను ముప్పు!

### పులుల సంతతికి అనుగుణంగా పెరగని ఆహార లభ్యత

### నల్లమలలో వేటగాళ్ల స్వైర విహారం..అడుగడుగునా ఉచ్చులు

### తగ్గుతున్న దుప్పులు, కణుతుల సంఖ్య

### పిడికెడు సిబ్బందితో వేల చ.కి.మీ. జల్లెడ పట్టలేని అటవీశాఖ

### ఎన్ఎస్‌టీఆర్‌లో ఉండాల్సిన సిబ్బంది 750..ఉన్నది 250 మాత్రమే!



దేశంలోనే విస్తీర్ణంలో అతి పెద్దదైన పెద్దపులుల అభయారణ్యం శ్రీశైలం - నాగార్జున సాగర్ టైగర్ రిజర్వ్ (ఎన్ఎస్‌టీఆర్). అలాంటి చోటే వాటికి పెను ముప్పు ఎదురవుతోంది. పెరుగుతున్న పులుల సంతతికి తగ్గట్టు ఆవాసం, ఆహార లభ్యత దొరకడం  లేదు. వీటి ప్రధాన ఆహార జంతువులైన దుప్పులు, కణుతుల సంఖ్య పెరగకపోగా రోజురోజుకు వాటి సంఖ్యలో తరుగుదల కనిపిస్తోంది.  ఇందుకు అటవీ పరిధిలో వేటగాళ్లు మాటు వేయడం.. వారిని కట్టడి చేసే స్థాయిలో సిబ్బంది సంఖ్య లేకపోవడంతో ఎంతో భద్రమైనదిగా భావించే నల్లమలలోనే వాటి సంరక్షణ గాలిలో దీపంలా మారింది.

ఆత్మకూరు రూరల్: అటవీ ఆవరణ వ్యవస్థలో  అగ్రభాగాన ఉండే పెద్దపులులు అధికారిక లెక్కల ప్రకారం శ్రీశైలం- నాగార్జున సాగర్ టైగర్ రిజర్వ్‌లో 87 ఉన్నాయి.  అయితే, పులులు పెరిగే కొద్ది వాటి ఆవాస ప్రాంతం, ఆహార లభ్యత  పెరగడం లేదు. ఇందుకు తగినన్ని గడ్డి మైదానాలు అభివృద్ధి కాలేదు. పులుల ప్రధాన ఆహార జంతువుల సంఖ్య పెరగడమూ లేదు.  నల్లమలలోని ఆత్మకూరు, నంద్యాల , గిద్దలూరు,మార్కాపురం డివిజన్‌లలో వేటగాళ్ల కదలికలు రోజురోజుకు పెరుగుతుండడమే అందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. అటవీ సమీప గ్రామాల్లో తిష్టవేసిన కొందరు వేటగాళ్లు గడ్డితినే జంతువులు సంచరించే నీటివనరుల వద్ద, జేడ (సాల్ట్ లిక్)మైదానాల వద్ద ఉచ్చులు వేసి మాటు గాస్తున్నారు. ఆ ఉచ్చులకు చిక్కిన వన్యప్రాణులను మాంసంగా మార్చి పట్టణాల్లో పెద్ద మొత్తానికి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

### ప్రమాదకర స్థితిలో పులి

ఎంతో భద్రమైనదని భావించే ఎన్ఎస్‌టీఆర్ లో ప్రాణాంతక వైరస్‌లా వేటగాళ్ల  చొరబాటు పెరుగుతోంది. ఇందుకు ప్రధాన కారణం సిబ్బంది కొరతేనన్నది విస్పష్టం.ఎన్ఎస్‌టీఆర్ సర్కిల్‌లో మొత్తం నాలుగు డివిజన్‌లలో 750 (ఇది పాత లెక్క)మంది సిబ్బంది ఉండాల్సిన చోట కేవలం 250 మందే ఉన్నారు. ఈ అరకొర సిబ్బందితో వేటగాళ్లను నియంత్రించ లేని పరిస్థితి. ఫలితంగా  పులి సంరక్షణ ప్రమాదకర స్థితిలో పడింది.

### ఫుట్ పెట్రోలింగ్‌కు అదే సమస్య

అటవీ సంరక్షణలో రోజువారి ఫుట్ పెట్రోలింగ్ ( కాలి నడకతో ప్రదేశాన్ని చుట్టి రావడం)కు కూడా సిబ్బంది కొరతే ప్రధాన అడ్డంకిగా ఉంది. సుమారు 3,750 చ.కిమీ విస్తీర్ణంలో ఉన్న విశాలమైన ఎన్ఎస్‌టీఆర్‌లో ఫుట్ పెట్రోలింగ్‌కు ఉన్న వనరులు కేవలం బేస్ క్యాంప్ సిబ్బంది మాత్రమే. పులి సంరక్షణలో మేటి అని చెప్పుకునే ఆత్మకూరు అటవీ డివిజన్‌లో ఉన్న 23 బేస్ క్యాంపుల్లో సుమారు వంద మంది ప్రొటెక్షన్ వాచర్లు పని చేస్తుంటారు.అయితే, వీరిలో కొందరు వీక్లీ ఆఫ్‌లో ఉంటారు. మిగతా వారిని ప్రత్యేకించి ఫుట్ పట్రోలింగ్‌కు కేటాయించలేని పరిస్థితి. ప్రొటెక్షన్‌వాచర్లను పర్యవేక్షించేందుకు ఒక్కో బేస్ క్యాంపులో ఒక రెగ్యులర్ అటవీ సిబ్బంది ఉండాలి. ఈ రూల్ పుస్తకాలకు మాత్రమే పరిమితమైంది.

### వేధిస్తోన్న ఆహార కొరత ..

శ్రీశైలం - నాగార్జున సాగర్ టైగర్ రిజర్వ్‌లో  ఉన్న ఆహార లభ్యతను బట్టి ఒక్కో పెద్దపులి తన అధీన ప్రాంతం (టెరటరీ)గా సుమారు 40 చ.కిమీ పరిధిని ఉంచుకుంటోంది. పులి సాధారణంగా ఆరు సార్లు దాడులు చేస్తే ఒకసారి వేట సాఫల్యమవుతుంది. ఇందుకోసం అది ఆరు రోజులు కూడా ఆకలితో నకనకలాడాల్సి ఉంటుంది. కనీసం వారానికో జంతువును వేటాడినా ప్రస్తుతం నల్లమలలో ఉన్న పులులకు వారానికి సుమారు 90 ఆహార జంతువులు అవసరమవుతాయి. నెలకు 360, సంవత్సరానికి దరిదాపుగా నాలుగు వేలకు పైగా జంతువులు అందుబాటులో ఉండాలి. ఇది కనిష్ట అవసర స్థితి. ఈ నిష్పత్తిలో ఆహార లభ్యత లేక పోతే పులుల అధీన ప్రాంతం క్రమేపీ పెరుగుతుంది. దీంతో పులుల మధ్య ఆహారం కోసం యుద్ధాలు జరుగుతాయి. ఈ పోరులో ఎన్నో పులులు మరణించే అవకాశం ఉంది. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో పులి ఆహారం వేటగాళ్ల చౌర్యానికి గురైతే జరిగే నష్టం లెక్కకట్టలేనిది.

అడపాదడపా కేసులు... శిక్షలు శూన్యం?

అటవీ అధికారులు అడపాదడపా ఎవరో ఒకరిని వన్యప్రాణి వేట కేసుల్లో పట్టుకుని కేసులు పెడుతున్నారు. అయితే, వారిలో ఏ ఒక్కరికీ కఠిన శిక్షలు పడిన దాఖలాలు లేవు. ఇందుకు ప్రధాన కారణం కూడా సిబ్బంది కొరతే.  కనీసం పీఓఆర్‌ను కాని చార్జ్ షీట్‌ను కాని ముద్దాయిలకు శిక్ష పడేలా రాసుకోలేని పరిస్థితి.  ఈ ఏడాది జనవరిలో  ఆత్మకూరు రేంజ్ లోని గుమ్మడాపురం కు చెందిన కొందరు  దుప్పి తలతో అధికారులకు  చిక్కారు. ఇదే రేంజ్ లోని శివపురం సమీపంలో ఏప్రిల్ నెలలో ఇద్దరు ఎలుగు బంటి మాంసంతో చిక్కారు. ముసలమడుగు సమీపంలో అక్టోబర్ నెలలో కొందరు అడవి పంది మాంసంతో పట్టుబడ్డారు. వీరందరిపై పీఓఆర్ నమోదు అయి కోర్టు ముందు హాజరు పరిచారు. అయితే వారిపై సరైన సెక్షన్లు పెట్టకపోవడంతో నిందితులు 24 గంటల్లో బెయిల్‌పై తిరిగి వస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఉచ్చులతో పులికీ ప్రమాదం

వేటగాళ్లు పులి ఆహార జంతువులైన జింకల కోసం నీటి వనరుల వద్ద ఉచ్చులు పన్ని ఉంచు తారు. అయితే ఈ ఉచ్చులలో ప్రమాదవశాత్తు అప్పుడప్పుడు పెద్ద పులులు కూడా చిక్కు కుని మరణిస్తుంటాయి. గతంలో సిద్దాపురం చెరువులో పన్నిన ఉచ్చులకు ఓ పెద్దపులి చిక్కుకుని ప్రాణాలు కోల్పోగా రెండేళ్ల కిందట ఆత్మకూరు డివిజన్ లోని నల్లకాల్వ సెక్షన్ లో ఓ పులి కళేబరం గాలేరు ప్రవాహంలో కొట్టుకు వచ్చింది. దాని మెడలో ఒక ఉచ్చు బిగిసి ఉంది.  ఇలా వేటగాళ్ల వల్ల  పులుల  ఆహార జంతువులు తగ్గిపోవడంతో పాటు  కొన్నిసార్లు అవి కూడా ప్రాణాలు కోల్పోవాల్సి రావడం ఆందోళన కలిగిస్తోంది.  అదే పూర్తి స్థాయిలో సిబ్బంది ఉంటే వేటగాళ్లను నియంత్రిచవచ్చు. ఆ దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.  కాగా దీనిపై ఎన్ఎస్‌టీఆర్ ఆత్మకూరు డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ సాయిబాబా వివరణ కోరగా ప్రస్తుతం సిబ్బంది కొరత ఉందని,  కింది స్థాయిలో రిక్రూట్‌మెంట్ జరగడం లేదని, తమ వరకు పులుల సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### ఎవరీ వేటగాళ్లు...

నల్లమల పులి ఆహారానికి పీడగా మారిన వేటగాళ్ల  గురించి ఆరా తీస్తే కొన్ని ఆసక్తి కర విషయాలు బయట పడుతున్నాయి. ప్రధానంగా ఆత్మకూరు అటవీ డివిజన్ పరిధిలో వేటగాళ్ల కదలికలను గమనిస్తే అవి ఎక్కువగా మండలంలోని వెంకటాపురం, నల్లకాల్వ, కొత్తరామాపురం,సిద్దాపురం  పరిధిల్లోనే  కనిపిస్తున్నాయి. మండలంలోని మాజీ నేరస్తుల ఆవాస గ్రామానికి చెందిన కొందరు దాదాపు ప్రతి గ్రామంలోనూ తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని అక్కడ అక్రమ మద్యం దుకాణాలు నడుపుతున్నారు. ఆయా గ్రామాల్లో ఉండే లుంపెన్ తరగతులకు చెందిన యువకులను తమ వెంట తిప్పుతూ ఇటు నాటుసారా అక్రమ రవాణాకు, అటు వన్యప్రాణుల వేటకు వినియోగించుకుంటున్నారు.

# గ్రీన్ హైడ్రోజన్.. గేమ్ చేంజర్!

### ఉత్పత్తి వ్యయాన్ని భారీగా తగ్గించడంపై కంపెనీల ఫోకస్

### ఏఐ సహా అధునాతన టెక్నాలజీల వాడకం

### ప్రస్తుతం కేజీ ఉత్పాదక వ్యయం 4-5 డాలర్లు

### దీన్ని 1-2 డాలర్లకు చేర్చడమే లక్ష్యం

### రిలయన్స్, అదానీ, అవాడా, హైజెన్కో, థర్మాక్స్ భారీ ప్రణాళికలు




హైడ్రోజన్ కార్లు.. బస్సులు.. రైళ్లు.. నౌకలు.. పరిశ్రమలు... ఇలా ప్రపంచమంతా ఇప్పుడు గ్రీన్ హైడ్రోజన్ నామ జపం చేస్తోంది! పునరుత్పాదక ఇంధన రంగంలో గేమ్ చేంజర్‌గా అభివర్ణిస్తున్న గ్రీన్ హైడ్రోజన్ కోసం భారత్ కూడా వేట మొదలుపెట్టింది. దేశీ కార్పొరేట్ దిగ్గజాలైన రిలయన్స్, అదానీ గ్రూపులతో పాటు అవాడా, హైజెన్కో గ్రీన్ ఎనర్జీస్, థెర్మాక్స్ వంటి సంస్థలు ఈ రంగంలో  ఇప్పటికే భారీ ప్రణాళికలతో చకచకా ముందుకు సాగుతున్నాయి. ముఖ్యంగా ఈ నయా ఇంధనాన్ని వినియోగదారులకు చౌకగా అందించేందుకు ఉత్పాదక వ్యయాన్ని రెండింతలకు పైగా తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.  ప్రస్తుతం దేశంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పాదక వ్యయం ఒక్కో కేజీకి 4-5 డాలర్లు (దాదాపు రూ.340-430)గా ఉంటోంది. అదే గ్రే హైడ్రోజన్ ఉత్పత్తి ఖర్చు 1-2 డాలర్లు (రూ.85-170) మాత్రమే. గ్రే హైడ్రోజన్ ఉత్పత్తి కాలుష్యకరమైనది కావడంతో ప్రపంచవ్యాప్తంగా దీనిపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. దీంతో కంపెనీలు గ్రీన్ హైడ్రోజన్ ఉత్పాదక వ్యయాన్ని గణనీయంగా తగ్గించడంపై దృష్టిపెట్టాయి. సరికొత్త టెక్నాలజీలతో పాటు వినూత్న ఉత్పత్తులు, ఇతరత్రా మార్గాలను ఎంచుకుంటున్నాయి. 2030 నాటికి భారత్ ప్రతిష్టాత్మకంగా నిర్దేశించుకున్న 50 లక్షల వార్షిక టన్నుల ఉత్పత్తి లక్ష్యం సాకారం కావాలంటే, ఉత్పాదక వ్యయాన్ని తగ్గించడం చాలా కీలకమని నిపుణులు పేర్కొంటున్నారు.

### టెక్నాలజీ దన్ను...

గ్రీన్ హైడ్రోజన్ ఉత్పాదనలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో పాటు అధునాతన ఎనలిటిక్స్‌ను అవాడా గ్రూప్ ఉపయోగిస్తోంది. ‘అత్యాధునిక ఎలక్ట్రోలైజర్ టెక్నాలజీ వల్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యం మెరుగుపడి, హైడ్రోజన్ ఉత్పత్తికి తక్కువ విద్యుత్ అవసరమవుతుంది. దీంతో వ్యయం భారీగా దిగొస్తోంది’ అని కంపెనీ చైర్మన్ వినీత్ మిట్టల్ పేర్కొన్నారు. హైజెన్కో సంస్థ అయితే, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ), ఏఐతో పాటు మెషీన్ లెర్నింగ్‌ను ఉపయోగించి గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుంటోంది. కంపెనీ ఒడిశాలోని గోపాల్‌పూర్‌లో 1.1 మిలియన్ టన్నుల సామర్థ్యంతో గ్రీన్ అమోనియా ప్రాజెక్టును నెలకొల్పే ప్రణాళికల్లో ఉంది. వెల్స్పన్ న్యూ ఎనర్జీ కూడా గ్రీన్ హైడ్రోజన్‌ను చౌకగా అందించేందుకు సౌర, పవన విద్యుత్‌తో పాటు బ్యాటరీల్లో స్టోర్ చేసిన విద్యుత్‌ను కూడా ఉపయోగిస్తోంది. అంతేకాకుండా పెద్దయెత్తున జల విద్యుత్‌ను కూడా వినియోగించే సన్నాహాల్లో ఉన్నట్లు కంపెనీ సీఈఓ కపిల్ మహేశ్వరి పేర్కొన్నారు. ఇక గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అవసరమైన మాడ్యూల్స్ తయారీ, విక్రయం, సర్వీస్ కోసం థర్మాక్స్ బ్రిటన్‌కు చెందిన సెరెస్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా దాని ఆక్సైడ్ ఎలక్ట్రాలిసిస్ టెక్నాలజీని ఉపయోగించుకోనుంది.  తక్కువ ఉష్ణోగ్రతతో కూడిన ఎలక్ట్రాలిసిస్ సాంకేతికతతో పోలిస్తే ఇది 25% మెరుగైనదని సంస్థ సీఈఓ ఆశిష్ భండారీ వెల్లడించారు.

### అంబానీ, అదానీ గిగా ఫ్యాక్టరీలు

దేశంలో గ్రీన్ హైడ్రోజన్ సమగ్ర వ్యవస్థ (ఎకో సిస్టమ్) నెలకొల్పేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) 10 బిలియన్ డాలర్లను వెచ్చించనుంది. 2030 నాటికి కేజీ గ్రీన్ హైడ్రోజన్‌ను ఒక డాలరుకే ఉత్పత్తి చేయాలనేది కంపెనీ లక్ష్యం. 2026 కల్లా తొలి ఎలక్ట్రోలైజర్ గిగా ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్ఐఎల్ చైర్మన్ ముకేశ్ అంబానీ తాజా ఏజీఎంలో ప్రకటించారు కూడా. ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరిచి, కొత్త తరం ఎలక్ట్రోలైజర్ల కోసం పెట్టుబడి వ్యయాలను తగ్గించుకోవడానికి అధునాతన ఎలక్ట్రాలిసిస్ ఆధారిత టెక్నాలజీలను కూడా కంపెనీ అభివృద్ధి చేస్తోంది. ఇక ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిలో దిగ్గజ సంస్థల్లో ఒకటిగా అదానీ న్యూ ఇండస్ట్రీస్‌ను తీర్చిదిద్దే సన్నాహాల్లో అదానీ గ్రూప్ నిమగ్నమైంది. 2030 నాటికి 10 లక్షల టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి తోడ్పడేలా సమగ్ర ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తోంది. తదుపరి పదేళ్లలో ఈ సామర్థ్యాన్ని 30 లక్షల టన్నులకు పెంచాలనేది అదానీ లక్ష్యం. ఈ వ్యవస్థలో గ్రీన్ అమోనియా, గ్రీన్ మిథనాల్, పర్యావరణానుకూల విమాన ఇంధనం వంటి పలు ఉత్పత్తులు ఉంటాయి.

గ్రీన్ హైడ్రోజన్: ప్రకృతిలో అపారంగా దొరికే నీటిని పునరుత్పాదక ఇంధనాలైన సౌర, పవన, జల విద్యుత్‌ను ఉపయోగించి హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విడగొడతారు. ఎలక్ట్రోలైజర్‌లో జరిపే ఈ ప్రక్రియను ఎలక్ట్రాలిసిస్‌గా పేర్కొంటారు. ఉత్పత్తిలోనూ, వినియోగంలోనూ 100 శాతం పర్యావరణానుకూలమైనది కావడంతో దీనికి ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. దీన్ని నిల్వ చేయడం చాలా సులభం. అంతేకాకుండా, వాహనాల నుండి పరిశ్రమల వరకు అనేక అవసరాల కోసం వాడుకోవచ్చు.

గ్రే హైడ్రోజన్: హైడ్రోజన్ ఉత్పత్తిలో ఇది అత్యంత సాధారణ ప్రక్రియ. స్టీమ్ మీథేన్ రిఫార్మింగ్ (ఎస్ఎంఆర్) అనే ప్రక్రియలో సహజవాయువును ఉపయోగిస్తారు. తయారీలో గణనీయంగా కార్బన ఉద్గారాలను విడుదల చేయడం వల్ల దీనిపై వ్యతిరేకత నెలకొంది. వినియోగంలో మాత్రం 100% పర్యావరణ హితమైనదే.

# జమిలి ఎన్నికలు




సార్వత్రిక ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీ రాకపోవడంతో బీజేపీ ఈసారి ‘ఒకే దేశం ఒకే ఎన్నిక’ వంటి క్లిష్టమైన కార్యాలను తలకెత్తుకోదని అనుకున్నారు. సంకీర్ణ సర్కారు ఏర్పాటు చేయాల్సిరావడమే అందుకు కారణం. అయితే, ఈ అంచనాలను పటాపంచలు చేస్తూ ప్రధాని మోదీ గత ఆగస్టు 15 నాటి ప్రసంగంలో ఏకకాల ఎన్నికల గురించి ప్రస్తావించారు. అంతులేని ఎన్నికల చక్రభ్రమణంలో నుంచి దేశాన్ని బయటపడేయాల్సి ఉందని నొక్కిచెప్పారు. అన్నట్టే బిల్లులను సిద్ధం చేసి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టడం, సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపడం చకచక జరిగిపోయాయి. అయితే, నాలుగు చట్ట సవరణలు, 18 రాజ్యాంగ సవరణలు చేస్తే గానీ జమిలి ఎన్నికలు సాధ్యం కావనే విషయం గమనార్హం. మాజీ రాష్ట్రపతి కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ, గత మార్చిలో సమర్పించిన నివేదికలో ‘ఒకే దేశం-ఒకే ఎన్నిక’ భావనను బలంగా సమర్థించింది. ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల పాలనాపరమైన సుస్థిరత, విధానపరమైన స్పష్టత ఏర్పడి దేశానికి మేలు కలుగుతుందని ఆ కమిటీ అభిప్రాయపడింది. ఈ ప్రక్రియ ఓటర్లకు సౌకర్యంగా ఉంటుందని, అనవసరమైన హైరానా తప్పుతుందని, అధిక ఓటింగ్ నమోదుకు అవకాశం ఉంటుందని, దేశంపై ఎన్నికల నిర్వహణ వ్యయభారం కూడా తగ్గుతుందని ఆ కమిటీ సూచించింది. పార్లమెంటుకు, అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని, అదేవిధంగా 100 రోజులలోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. సూత్రప్రాయంగా అనేక పార్టీలు ఈ మార్పులకు అనుకూలమే అయినప్పటికీ అవి జరిగే తీరుతెన్నులపైనే అనేక అనుమానాలున్నాయి. వాటి నివృత్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. బిల్లులు ఓటింగ్‌కు వచ్చేది బడ్జెట్ సమావేశాల్లోనే కనుక దేశంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను రాబట్టాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల అనుసంధానం ఎప్పుడు, ఎలా జరుగుతుందనే విషయంలో స్పష్టత రావాలి. అందుకు దేశవ్యాప్తంగా లోతైన చర్చ జరగాలి. నిజానికి ఏక కాల ఎన్నికల విషయమై దేశంలో ఏకాభిప్రాయం లే దు. దీన్ని సమర్థించేవారు ఉన్నట్టుగానే వ్యతిరేకించేవారు కూడా బహుళ సంఖ్యలో ఉన్నారు. ఎన్నికల వ్యయం తగ్గడం మొదలుకొని ప్రభుత్వ పరిపాలనా సౌలభ్యం దాకా పలు కారణాలను దీని సమర్థకులు చూపిస్తుంటారు. ప్రాంతీయ అస్తిత్వాలు, ఆకాంక్షలు వెనుకతట్టు పడతాయని, సమాఖ్యవాదానికి ముప్పు ఏర్పడుతుందని, లోక్‌సభతో పాటు అసెంబ్లీలకూ ఎన్నికలు జరిపితే జాతీయవాద ఎజెండా ముందుకువచ్చి రాష్ట్రాల ప్రాధాన్యాలు నిర్ణయాత్మకం కాకుండా పోతాయనేవి వ్యతిరేకుల ప్రధాన అభ్యంతరాలు. ఈ నేపథ్యంలో జమిలి వంటి సుదూర పర్యవసానాలు కలిగిన మార్పుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆచితూచి అడుగువేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

### ముందు ఈసీకి ఎన్నికలు పెట్టండి

‘ఒకే దేశం- ఒకే ఎన్నిక’ సంగతి తర్వాత గానీ, ముందు ఎలక్షన్ కమిషన్‌కు ఎన్నికలు నిర్వహించండి. రాష్ట్రపతిని ఎన్నికల ద్వారా నియమిస్తున్నప్పుడు ఎన్నికల కమిషనర్లను ఎందుకు ఎన్నుకోకూడదు?

శుభోదయ

గురువారం - 19 - డిసెంబర్ - 2024





# రష్మిక మందన్న రెబల్ స్టైల్




ప్రస్తుతం 'పుష్ప 2' గ్రాండ్ సక్సెస్ ని ఆస్వాధిస్తోంది రష్మిక మందన్న. శ్రీవల్లిగా తన అద్భుత నటనకు ప్రశంసలు అందుకున్న ఈ బ్యూటీ తదుపరి 'సికందర్' చిత్రంపైనా దృష్టి సారించింది. ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ సరసన రష్మిక నటిస్తున్న సంగతి తెలిసిందే. ఏ.ఆర్.మురుగదాస్ తెరకెక్కిస్తున్నారు. మరోవైపు రష్మిక వరుస ఫోటోషూట్లు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి. తాజాగా 'కాస్మోపాలిటన్' మ్యాగజైన్ కవర్ పేజీ కోసం రష్మిక ఫోటోషూట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కాస్మో ఇండియా నవంబర్-డిసెంబర్ సంచిక కోసం ఫోటోషూట్ ఇది. ఇప్పటికే కొన్ని స్టిల్స్ అంతర్జాలంలోకి రిలీజయ్యాయి. తాజాగా మరో స్పెషల్ ఫోటోషూట్ ని కాస్మోఇండియా ఇన్ స్టాలో షేర్ చేయగా వైరల్ గా మారింది. ఈ ఫోటోషూట్‌లో రష్మిక యూనిక్ స్టైల్ లో కనిపించింది. కొంత బోల్డ్ గా కనిపించినా యూనిక్ ఫోటోగ్రఫీతో కాస్మో ఇండియా షూట్ ఆకర్షిస్తోంది. రష్మిక మందన్న రెబల్ స్టైల్ ఆకట్టుకుంటోందంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. తాజాగా షేర్ చేసిన ఫోటోగ్రాఫ్ తో పాటు రష్మిక మందన ఇంటర్వ్యూ నుంచి కొన్ని ఆసక్తికర విషయాలను కాస్మో ఇండియా ఇన్ స్టాలో షేర్ చేసింది. నటిగా ప్రేక్షకుల తీర్పు కోసం ఎదురు చూసేప్పుడు భయం ఉంటుందని, పుష్ప 2 విడుదల సమయంలో అలాంటి భయంతో గడిపానని రష్మిక మందన కాస్మో ఇండియా ఇంటర్వ్యూలో తెలిపారు. ఎల్లప్పుడూ తీర్పు బాధపెడుతుందనే భయం ఉండనే ఉంటుంది. నాకు ఎప్పుడూ ఏదో ఒక భయం ఉన్నట్లు అనిపిస్తుంది. 'పుష్ప' చిత్రీకరణను ముగించిన రోజు నేను మూడు-నాలుగు గంటలు ఏడ్చేంతగా భావోద్వేగాలతో మునిగిపోయాను. చిత్రీకరణ పూర్తయిందనే ఉద్వేగం.. ఇలాంటి ప్రక్రియ ముగియాలని నేను కోరుకోలేదు.. ఆరోజు చాలా ఎమోషన్‌కి గురయ్యాను.. అని తెలిపింది. సల్మాన్ తో 'సికందర్' తర్వాత బన్నీతో 'పుష్ప 3'లోను రష్మిక నటించనుంది.

# స్టైలిష్ డ్రెస్‌లో క్యూట్ శ్రీలీల

రాఘవేంద్ర రావు కొత్త 'పెళ్లి సందడి' ముద్దుగుమ్మ శ్రీలీల టాలీవుడ్‌లో ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తున్న శ్రీలీల సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం మనం చూస్తూనే ఉన్నాం. తాజాగా ఈ అమ్మడు మరోసారి తన అందమైన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. స్టైలిష్ డ్రెస్‌లో క్యూట్ శ్రీలీల భలే అందంగా ఉంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆమె ఫ్యాన్స్ తెగ లైక్ చేస్తూ షేర్ చేస్తున్నారు.శ్రీలీల రెగ్యులర్‌గా కనిపించే ఔట్ ఫిట్‌లో కాకుండా ఈసారి చాలా విభిన్నమైన స్టైలిష్ కాస్ట్యూమ్స్‌ను ట్రై చేసింది. సన్నగా నాజూకుగా ఉండే శ్రీలీలకు ఎలాంటి డ్రెస్ అయినా సెట్ అవుతుంది అంటూ ఈ ఫోటోలను చూస్తే అర్థం అవుతుంది. క్లీవేజ్ షో, చీర కట్టు ఫోటోలు, నడుము అందం చూపించిన ఫోటోలు చాలానే వైరల్ అయ్యాయి. అయితే ఈసారి పెద్దగా స్కిన్ షో చేయకున్నా శ్రీలీల ఈ ఫోటోలతో వైరల్ కావడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి ఈ ఫోటోలు చెప్పకనే చెబుతున్నాయి అనేది ఫ్యాన్స్ అభిప్రాయం.ఈ ఏడాది ఆరంభంలో గుంటూరు కారం సినిమాతో మహేష్ బాబుతో కలిసి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బక్సాఫీస్ వద్ద నిరాశ పరచింది. అయినా శ్రీలీల క్రేజ్ తగ్గలేదు. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప 2 సినిమాలో అయిదు నిమిషాల ఐటెం సాంగ్ కోసం ఏకంగా రూ.2 కోట్ల పారితోషికం తీసుకుంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో రూపొందుతున్న రాబిన్‌హుడ్ సినిమాలో నితిన్‌కు జోడీగా నటించడం ద్వారా మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యింది. పుష్ప 2 సినిమా పాన్ ఇండియా స్థాయిలో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో కిస్సిక్ సాంగ్ చేసిన శ్రీలీలకు అంతే స్థాయిలో గుర్తింపు లభించింది. అందుకే హిందీ, తమిళ్ సినిమాల్లోనూ ఈమెకు నటించేందుకు ఆఫర్లు వస్తున్నాయి. కానీ తెలుగులో మాత్రమే ఎక్కువ సినిమాలు చేస్తున్న ఈమె తమిళ్‌లో ఒక స్టార్ హీరోకు జోడీగా నటించేందుకు ఓకే చెప్పింది. త్వరలో ఈ అమ్మడు నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందబోతున్న సినిమాలో నటించబోతుంది. ఇటీవల బాలకృష్ణ టాక్ షో కి వచ్చిన సమయంలో ఆ విషయమై క్లారిటీ వచ్చింది.













# సంక్రాంతి సినిమాలు..

# రన్ టైమ్ ఎంత?

ఏటా సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద అనేక సినిమాలు రిలీజ్ అవుతాయన్న విషయం తెలిసిందే. **2024** సంక్రాంతికి గట్టి పోటీనే నెలకొంది. నాలుగు తెలుగు స్ట్రయిట్ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. ఇప్పుడు **2025** పొంగల్ వచ్చేస్తోంది. ముందు ఏవేవో పేర్లు వినిపించినా.. ఈ ఏడాది కూడా నాలుగు సినిమాలు ఫిక్స్ అయిపోయాయి.మెగా హీరో రామ్ చరణ్ గేమ్ ఛేంజర్, గాడ్ ఆఫ్ ది మాసెస్ బాలకృష్ణ డాకు మహారాజ్, విక్టరీ వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు పొంగల్ బరిలో దిగనున్నాయి. కోలీవుడ్ హీరో అజిత్ విదాముయార్చి కూడా అప్పుడే రానుంది. దీంతో ఇప్పుడు ఈ సినిమాల రన్ టైమ్ కోసం ఇప్పుడు నెట్టింట డిస్కషన్ జరుగుతోంది.కోలీవుడ్ ప్రముఖ నిర్మాత శంకర్ దర్శకత్వం వహిస్తున్న గేమ్ ఛేంజర్.. జనవరి **10**వ తేదీన విడుదల కానుంది. రామ్ చరణ్ విభిన్నమైన రోల్స్ లో సినిమాలో కనిపించనున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్ ద్వారా మంచి అంచనాలు నెలకొల్పిన గేమ్ ఛేంజర్ రన్ టైమ్.. రెండు గంటల **50** నిమిషాలు ఉంటుందని టాక్ వినిపిస్తోంది. వరుస హిట్స్ తో దూసుకుపోతున్న బాలయ్య.. ఇప్పుడు డాకు మహారాజ్ చిత్రంతో సంక్రాంతి బరిలో దిగుతున్నారు. బాబీ కొల్లి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. జనవరి **12**న రిలీజ్ అవ్వనుంది. ఆడియన్స్ కు మంచి మాస్ ట్రీట్ అందించేలా కనిపిస్తున్న డాకు మహారాజ్ మూవీ నిడివి.. **2** గంటల **45** నిమిషాలని వినికిడి. ఎఫ్-**2**, ఎఫ్-**3** చిత్రాలు మంచి హిట్స్ అవ్వడంతో ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం మూవీపై అంతా భారీ అంచనాలు పెట్టుకున్నారు. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా.. జనవరి **14**న థియేటర్లలో సందడి చేయనుంది. ఆ మూవీ రన్ టైమ్.. రెండు గంటల **40** నిమిషాలుగా తెలుస్తోంది. టాలీవుడ్ లో కూడా స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉన్న అజిత్.. విదాముయార్చితో సంక్రాంతికి సందడి చేయనున్నారు. తిరుమేని దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఆ సినిమా.. రన్ టైమ్ **2** గంటల **45** మినిట్స్ అని సమాచారం. అలా సంక్రాంతికి వచ్చే నాలుగు చిత్రాలు కూడా **3** గంటల్లోపు రన్ టైమ్ తోనే ఉండనున్నాయన్నమాట. మరి ఆ విషయం ఏ సినిమాకు ఎంతవరకు ప్లస్ అవుతుందో వేచి చూడాలి.

# పట్టు చీరలో పుత్తడి బొమ్మ



సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చి పదేళ్లు అవుతున్నా మాళవిక మోహనన్ ఇప్పటి వరకు తెలుగులో ఒక్క సినిమా చేయలేదు. కానీ తెలుగులో మంచి గుర్తింపు దక్కించుకుంది. అందాల ఆరబోత ఫోటోలతో పాటు, డబ్బింగ్ సినిమాల కారణంగా ఈ అమ్మడికి మంచి గుర్తింపు లభించింది అనడంలో సందేహం లేదు. తెలుగులో ఈ అమ్మడు సుదీర్ఘ వెయిటింగ్ తర్వాత ప్రభాస్ వంటి పాన్ ఇండియా స్టార్ హీరోతో రాజాసాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆలస్యంగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తున్నా ఒక మంచి సాలిడ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నందుకు చాలా సంతోషంగా ఉందని చెప్పుకొచ్చింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడి ఫోటోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతూ ఉంటాయి. దాదాపుగా 4.4 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న మాళవిక మోహనన్ బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ స్థాయిలో అందాల ఆరబోత చేస్తూ అంతకు మించి అన్నట్లు ప్రేక్షకులను అలరిస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి తన స్కిన్ షో చేయకుండా సాంప్రదాయబద్దమైన ఫోటోలతో ఆకట్టుకుంది. ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ పట్టు చీరలో పుత్తడి బొమ్మ మాదిరిగా కనిపించి ఆకట్టుకుంది. ఈసారి చాలా స్పెషల్ అన్నట్లు ఈ ఫోటోల్లో కనిపిస్తోంది. తెలుగులో ఈ అమ్మడు రాజాసాబ్ సినిమాలో నటించడం కోసం దాదాపు రెండేళ్లుగా ఎదురు చూస్తున్నట్లుగా చెప్పుకొచ్చింది. ప్రభాస్‌తో సినిమా కోసం ఎదురు చూస్తున్న ఈ అమ్మడు వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. మొన్నటి వరకు రాజాసాబ్ సినిమాలో నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించని మాళవిక మోహనన్ ఈమధ్య కాలంలో తాను ప్రభాస్ సినిమాలో నటిస్తున్నట్లుగా చెప్పుకొచ్చింది. మారుతి దర్శకత్వంలో తాను చేస్తున్న ఈ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది అంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పడంతో వైరల్ అయ్యింది. రాజాసాబ్ సినిమాలో ప్రభాస్‌కు జోడీగా మాళవిక మోహనన్ మాత్రమే కాకుండా నిధి అగర్వాల్, రిద్ధి కుమార్‌లు సైతం నటిస్తున్నారు. అయినా ఈ అమ్మడి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఈ సినిమాలో నయనతార సైతం కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. నయనతార ఐటెం సాంగ్‌లో కనిపించబోతుందనే వార్తలు సైతం వస్తున్నాయి. ఏది ఏమైనా రాజాసాబ్ హీరోయిన్ అనగానే ఎక్కువగా మాళవిక మోహనన్ పేరు వినిపిస్తుంది. కనుక రాజాసాబ్ తర్వాత టాలీవుడ్‌లో వరుసగా సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద రాజాసాబ్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటే మాళవిక మోహన్ కి మరిన్ని తెలుగు సినిమాలతో పాటు హిందీలోనూ ఆఫర్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయి.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296